# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 29, జూలై 2023 16 పేజీలు






## ద్వీపకల్పంగా మారిన రాజాపేట

తెగిన రహదారులు, రోడ్డు దాటనివ్వని వరదలు

అప్రమత్తమైన సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

8లో...



# వదలని వరద

## తప్పని తిప్పలు

- మోతె మండలంలో అలుగు పోస్తున్న చెరువులు
- భీమారం బ్రిడ్జిపై రాకపోకలు బంద్
- కోదాడ - హుజూర్‌నగర్ మీదుగా వాహనాల మళ్లింపు
- కస్తాల గ్రామానికి నిలిచిన రాకపోకలు

16 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : భారీ వర్షాలకు వరద ప్రవాహం ఇంకా కొనసాగుతూను ఉంది. కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. వరద ప్రవాహం తగ్గి మామూలు పరిస్థితులు ఏర్పడాలంటే మరో నాలుగైదు రోజులు సమయం పట్టనుంది. ఇప్పటికే పలుచోట్ల చెరువులు అలుగులు పోయడం, బ్రిడ్జిలు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అలుగులు, వాగులతో జనజీవనం స్తంభించింది. ఆయా గ్రామాల ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. గ్రామాల్లోనే ఉంటున్నారు. వరుస భారీ వర్షాలతో వరద ప్రవాహ ఉధృతి అధికమైంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయి. అన్ని ప్రాజెక్టులకు ఔట్‌ఫ్లో, ఇన్‌ఫ్లో భారీగా కొనసాగుతుంది.

### నాగార్జున సాగర్ జలాశయ నిటిమట్టం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. శుక్రవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.50 అడుగులు 141.1985 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు 4940 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 6290 క్యూసెక్కులుగా ఉన్నది.



### చినుకు పడితే చిత్తడి చిత్తడే...

- నీళ్ళు నిలిచి అంబేద్కర్ చౌరస్తాలో ఆగమాగం
- సమస్యలు పరిష్కరించాలంటున్న స్థానికులు

9లో...




## అనధికారిక వెంచర్లపై

# విజిలెన్స్ కూపీ

- కేటీఆర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు
- రియాల్టర్లతో అధికారుల కుమ్మక్కు..?
- కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రం

వివరాలు 2 లో..

గుండాల, ప్రభాతవార్త : చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని నిబంధనలను గాలికి వదిలేస్తూ దొడ్డి దారిన క్రయ విక్రయాలు జరుపుతూ అమాయక ముసుగులో అనధికారిగా వెంచర్లు చేస్తూ రియల్ వ్యాపారులు అదికారులు కుమ్మక్కై జోరుగా క్రయవిక్రయాలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో అనధికారిక వెంచర్లు పేరిట రియాల్టర్లు వందల ఎకరాల భూముల్లో వెంచర్లు నిర్వహిస్తూ చట్టంలో ఉన్న లోసుగులను అడ్డం పెట్టుకుని దరణి రిజ్ట్రేషన్ కార్యాలయంలో గుంట భూమికి ఒక రిజ్ట్రేషన్ చేయడంమే కాకుండా సదరు లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయిస్తూ



## ముందుకు సాగని

# టీచర్ల బదిలీలు

- పదోన్నతులు కల్పించాలంటున్న ఉపాధ్యాయులు
- కోర్టు కేసులు ఎత్తివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటున్న ఉపాధ్యాయ సంఘాలు



నాంపల్లి, ప్రభాతవార్త : ఐదేళ్ల తరువాత ఎట్టకేలకు సంక్రాంతి తరువాత ప్రారంభమైన ఉపాధ్యాయుల బదిలీలు కోర్టు పాలై నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. ఉపాధ్యాయులను మభ్యపెడుతూ కోతి కొమ్మచ్చి ఆట లాగా జరుగుతున్న క్రమం యావత్ తెలంగాణ ఉపాధ్యాయ లోకానికి కంటి మీద కునుకు లేకుండా నిరాశ నిస్పృహల్లోకి నెట్టివేస్తూ వారు భోదన చేయకుండా కోర్టు తీర్పుల వైపే ప్రధానంగా చూసే విధంగా చేస్తుందనేది వాస్తవం. బదిలీలు, పదోన్నతుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా మీనమేషాలు లెక్కించడం మూలంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వం మీద నమ్మకం

2లో...

# అనధికారిక వెంచర్లపై విజిలెన్స్ కూపీ

మొదటి పేజీ తరువాయి

వారిని నమ్మిస్తున్నారు. అనంతరం సదరు రిజిస్ట్రేషన్ భూములను తిరిగి అదే రియల్టర్లు వ్యవసాయేతర భూములుగా మార్చి రెవెన్యూ కార్యాలయం నుండి నాలా కన్వర్షన్ ప్రొసిడింగ్ పొంది దర్జాగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సదరు భూములను గజాల చొప్పున దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తూ పట్టాల మార్పిడి చేస్తున్నారు. వాస్తవంగా గజాల్లో భూమి మార్చాలంటే ప్రభుత్వం నుండి అనుమతులు పొంది నిర్వహించాలి. ఇదిలా ఉండే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా పారిశ్రామిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న మహోన్నత లక్ష్యంతో 2018 పంచాయతీ రాజ్ యాక్ట్‌తో అనేక మార్గదర్శకాలు జారీ చేసినా ఇక్కడి సంబంధిత అధికారులు మాత్రం నిబంధనలను గాలికి వదిలేస్తూ రియల్ దందా చేసే వ్యాపారస్తులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయినికిభారీగా గండి కొడుతున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి నిత్యం అనేక మార్గదర్శకాలను జారీ చేస్తున్న క్షేత్రస్థాయిలోని అధికారులు ప్రభుత్వం నిర్ధేశింఇన ఆశయాలను గండి కొడుతూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మార్గాలని దారి మళ్ళిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికారిక వెంచర్ల బాగోతాలపై ప్రభాతవార్త ప్రత్యేక వార్త కథనాలను ప్రచురితం చేస్తుండడంతో ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు చేస్తున్న వ్యక్తులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ కొనసాగిస్తున్న అధికారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత నాలుగు రోజులుగా ఫామ్ ల్యాండ్ వ్యవహారంలో జరగుతున్న అక్రమాల బాగోతాలపై విజిలెన్స్ అదికారులు సమగ్ర సమాచారం సేకరించిన పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే ఒకే వ్యక్తి ఒకే సర్వే నెంబర్లలో వందలాది డాక్యుమెంట్లను 120, 242 గజాల చొప్పున రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికారిగా వెంచర్లపై కొరడా జల్పించాల్సిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా క్షేత్రస్థాయిలో వెంచర్ల తరహాలో ప్లాట్లు లేఅవుట్‌లు కనిపించకుండా పక్కా ప్రణాళికలతో రియల్ వ్యాపారులు కాగితాలతో కనికట్టు రికార్డులు క్రయ .. రికార్డులు సృష్టిస్తే అధికారులను మచ్చి చేసుకుని జోరుగా గత కొంతకాలం ద్వారా రిజిస్ట్రేషన్‌చేసుకున్న వ్యక్తులే తిరిగి నాలా కన్వర్షన్ పేరిట ప్రొసిడింగ్ ఇక్కడి అధికారులను మచ్చిక చేసుకుంటున్నారో స్పష్టంగా అర్ధమవుతుంది.

## సమగ్రమైన విచారణ జరిపిస్తాం .. జిల్లా రిజిస్ట్రార్ అదికారి ప్రవీణ్

ఫామ్ ల్యాండ్ ముసుగులో అన్నధికారికంగా వెంచర్లు నిర్వహిస్తున్న వ్యవహారాలపై సమగ్రమైన విచారణ నివేదిక తెప్పించుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా రిజిస్ట్రార్ ప్రవీన్ అన్నారు. మంగళవారం ప్రబాతవార్తతో మాట్లాడుతూ .. ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలు మేరకు రిజిస్ట్రేషన్‌లు జరగకపోతే అందుకు బాధ్యుతలైన వారు ఏ స్థాయిలో ఉన్న శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫామ్‌ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తున్నట్లు ఎక్కడ తమ దృష్టికి రాలేదని, గుండాల మండలంలో మాత్రం గుంట, రెండు గుంటల చొప్పున ధరణి రిజిస్ట్రేషన్‌లో ఎలా పట్టాల మార్పిడి చేసుకుంటున్నారో అదే వ్యక్తులు తిరిగి నాలా కన్వర్షన్ ప్రొసిడింగ్ పొంది అదే గుంట భూమిని అదే వ్యక్తి తిరిగి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓపెన్ ప్లాట్లుగా గజాల్లో పట్టాల మార్పిడి జరుగుతున్న వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నాలా కన్వర్షన్‌లో గుంట భూమి ప్రొసిడింగ్ పొంది రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గజాలుగా ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ కావడం చాలా విచిత్రమైందని, సమగ్రమైన నివేదన తెపల్పించుకోవడానికి ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని జిల్లా రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

# ముందుకు సాగని టీచర్ల బదిలీల ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

కలగడం లేదు. వేయి కళ్లతో ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రహసనంగా మారింది. వాటిని సాగదీస్తూ ఉపాధ్యాయుల దృష్టిని వాటి మీదే కేంద్రీకరిస్తూ మిగతా సమస్యలపై వారి దృష్టి మర్చలకుండా పాలకులు జాగ్రత్త పడుతున్నారనేది నిర్వివాదాంశం. టీచర్ల మధ్య విభజన గీత గీసి వాళ్లకు వాళ్లే గొడవలు పడేలా, దీర్ఘకాలిక సమస్యలపై వారి దృష్టి మరలకుండా బదిలీల చుట్టే వారి ఆలోచనలు తిప్పుతూ వాటిని సాగదీస్తూ కోర్టు కేసులను సాకుగా చూపిస్తున్నారు. ఈ సంవత్సరం సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉన్నవి. ఎన్నికల నోటిఫికేషన్ లోపే ఈ ప్రక్రియ పూర్తి కావాలి. హైకోర్టులో జూన్ 13కు వాయిదా పడిన కేసును రేపు, మాపు అంటూ ఇంకా సాగదీయం శోచనీయం. టీచర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభమై అప్లికేషన్ చేసుకున్నాక కోర్టు స్టేతో ఆగిపోయి గత ఏడు నెలలుగా కేసుల వాయిదాల పరంపరం కొనసాగడం, అది ఇప్పట్లో తెగేలా లేకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. వీటన్నింటికి కారణం ప్రభుత్వం బదిలీలకు ఇచ్చిన ఉత ్తర్వులలోని లోటుపాట్లే. మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు కూడా కోర్టు పాలవడం విచారకరం. 2015 తరువాత పదోన్నతులు లేవు. ఇక పదోన్నతుల విషయానికొస్తే తెలంగాణ ఏర్పడిన తరువాత చివరిసారిగా 2015లో ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం జరిగింది. నాటి నుండి నేటి దాకా ఏ ఒక్క ఉపాధ్యాయుడు పదోన్నతికి నోచుకోలేదు. కారుణ్య నియామకంలో తమ ముందు అపాయింట్‌మెంట్ అయిన వారు గెజిటెడ్ ఆఫీసర్లుగా ఎదుగుతున్న విధానం ఉపాధ్యాయుల కళ్ల ముందు కదలాడుతున్న సందర్భాలు చూసినప్పుడు ఉపాధ్యాయులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. బదిలీల కేసు కోర్టు పాలవడంతో పదోన్నతుల ప్ర క్రియ కూడా నిలిచిపోయింది. 2024 మార్చి నుండి చాలా మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందనున్నారు. పదోన్నతి పొందకుండానే తాము రిటైర్ అవుతామన్న ఆందోళన ఉపాధ్యాయుల్లో లేకపోలేదు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు కూడా బదిలీల ప్రక్రియ ఆలస్యమవుతున్న నేపథ్యంలో ముందుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో చాలా పాఠశాలల్లో సబ్జెక్టు భోదించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో నెలవారీ పదోన్నతుల ప్రక్రియ జరిగిన సందర్భంలో ఉపాధ్యాయులు చాలా సంతోషంగా ఉండేవారు. ప్రస్తుతం ప్రభుత్వం వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో డిప్యుటేషన్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిసు ్తన్నప్పటికీ అవి విద్యార్థుల కోసం కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కోసం అన్నట్లుగానే ఉంది. విద్యారు ్థలు ఉన్న చోట ఉపాధ్యాయులను డిప్యుటేషన్ వేయకుండా, విదా ్యర్థులు ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను తీసి వారిని నియోజకర్గాలు, జిల్లాలు దాటించి వారి స్వంత అభిప్రాయం మేరకు రాజకీయ నాయకుల అండదండలు, పలుకుబడితో డిప్యుటేషన్ చేస్తున్నారనేది ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీనికి శాశ్వత పరిష్కారం పదోన్నతులు కల్పించడమేనని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలన్ని తమ స్వంత అజెండాలను పక్కనపెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సిన తరుణం అసన్నమైందంటున్నారు. ఇప్పుడు సాధించుకోలేకపోతే మరెప్పుడూ సాధించుకోలేమనే అభి ప్రాయం ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతుంది. ప్రభుత్వం బదిలీలపై కోర్టులో నమోదైన కేసులను ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని, వెంటనే బదిలీల ప్రక్రియను, ఉపాధ్యాయులకు పదోన్నతులు కలి ్పంచాలని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఏడాదికొకసారి ఖచ్చిత ంగా బదిలీలు జరిగేలా నిర ్థిష్ట విధి విధానాలతో బదిలీలకు శాశ్వత బదిలీ కోడ్‌ను రూపొందించాలని, ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన నెలవారీ పదోన్నతుల ప్ర క్రియను కొనసాగించాలని కోరుతున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను మార్పు చేయడం సరి కాదన్నారు. విద్యా హకు ్క చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి వారితో చర్చించిన తరువాతే పాఠశాలల పనివేళలో మార్పులు చేయాల్సి ఉంటుందన్నారు. ఏకపక్షంగా పాఠశాలల సమయాన్ని మార్చడం అశాస్త్రీయమని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత ్వం, పాలకులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి.

## లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి.. బండ శ్రీశైలం



**చండూరు, 28జులై, ప్రభాతవార్త:** మణిపూర్‌లోని కాంగ్‌ఫోక్సి జిల్లాలలో కుకి తెగకు చెందిన ఇద్దరు ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి ,దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని,మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు..శుక్రవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటి సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మణిపూర్‌లోని మహిళలపై అఘాయిత్యాలు సాగుతున్నట్లు వెలుగులోకి వచ్చిన ఘటనలో తీవ్రమైన నిరసనలు వెల్లువెత్తకుండా ఆ ఘునటనలకు పాల్పడినవారిలో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని,ఇప్పటిదాకా నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కాంగ్‌ఫోక్సిలో మహిళలపై అమానుషకాండకు పాల్పడిన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, కొత్తపల్లి నరసింహా, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి



**చింతపల్లి, 28జులై, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి దర్వాజ ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్ధశ వచ్చిందని అన్నారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు.

# నాణ్యత లేని పనులతో సాగర్ పైలాన్ బస్తీ దవఖాన

**నాగార్జునసాగర్, జులై 28, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ప్రభుత్వ బస్తీ దవఖాన ఆధునీకరణ పనులకు సుమారు రూ. 13లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. అందుకు టెండర్లను పిలిచి ఒక కాంట్రాక్టర్‌కు అప్పజెప్పారు. రోజులు గడుస్తున్న ఆ కాంట్రాక్టర్ దవఖానా పనులు నత్తనడక నడుస్తుంది. ఆ చేస్తున్న పనులు నాణ్యత లేకుండా చేస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు జంగయ్య ఆరోపిస్తున్నారు. పైలాన్ కాలనీ నుండి వృద్ధులు, మహిళలు, పిల్లలు హిల్ కాలనీలోని ప్రభుత్వ దవఖానాకు వెళ్ళాలంటే ఖర్చుతో కూడిన అంశం కావడంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. నెలలు గడుస్తున్న పనులు పూర్తికాక ఎప్పుడు డాక్టర్లు వస్తారా అని స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ పేదవారి పరిస్థితి అర్థం చేసుకొని దవఖానను తొందరగా ఆధునీకరించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



# సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్యాపేట కల్చరల్, జూలై 28 (ప్రభాతవార్త)**

శ్రీ సంతోషిమాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషిమాత ఆశీస్సులతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయన్నారు. రైతులందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్న మయ్యారని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందోత్సాహాలతో గడపాలన్నారు. శ్రీ సంతోషిమాత ఆలయాలన్ని మొదటిసారిగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు శివరామకృష్ణశర్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు శ్రీ చక్రపూజ ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మాండ్లపల్లి



మురళీధర్, కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, అన్నదాన నిర్వాహకులు కొత్త మల్లిఖార్జున్, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, సోమ శ్రీశైలం, బెలిదె అశోక్, పబ్బా ప్రకాష్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, తాళ్లపల్లి రామయ్య, భోనగిరి విజయ్‌కుమార్, గోపారపు రాజు, బ్రాహ్మాండ్లపల్లి దేవిదత్, నూక రవిశంకర్, శివప్రసాద్, ఇమ్మడి సంతోష్, బెలిదె శ్రీధర్, నాగమణి, ఉమా రాణి, కమల, భాగ్యరేఖ, భవానిరాణి, దేవాలయ అర్చకులు వంశీకృష్ణశర్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా చెస్ సెలక్షన్స్

**సూర్యాపేట కల్చరల్, జూలై 28 (ప్రభాతవార్త)**



సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కిరాణ మర్చంట్స్ అసోసియేషన్‌లో ఈ నెల 30న ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ 2023 నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, సతీష్ కుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అఫీషియల్ సెలక్షన్స్ ఫర్ స్టేట్ అండర్-11, అండర్-19 బాలబాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు 30వ తేదీ ఉదయం 10 గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చి గెలుపొందిన వారిని హైదరాబాద్‌లో జరిగే స్టేట్ సెలక్షన్స్‌కు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8555008996, 93947 53343 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 (ప్రభాతవార్త)**



తెలంగాణ ఉద్యమ సమయంలో సిఎం కెసిఆర్ జర్నలిస్ట్‌లకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని టియుడబ్ల్యు జె(ఐజెయు)యూనియన్ సూర్య పేట జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం హుజూర్ నగర్‌లో యూ నియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్‌కు పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లగా జర్నలిస్టులను మోసం చేస్తుందని అన్నారు. గతంలోఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. జిల్లాలో ఒక్క హుజూర్‌నగర్‌లో తప్ప మిగతా 22 మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పని చేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటినిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని అన్ని కార్పోరేట్ వైద్యశాలల్లో ఆ హెల్త్ కార్డులు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్ట్‌లు ధేనువకొండ శేషంరాజు, దేవరం రామిరెడ్డి, బసవోజు శ్రీనివాసచారి, బోనాల నాగేశ్వర రావు, కొమరాజు అంజయ్య, ఇందిరాల రామకృష్ణ, ఇట్టిమల్ల రామ కృష్ణ, అమరవాది సత్యసాయికుమార్, సిహెచ్.రమేష్, ఆర్‌జివి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ నూతన ప్రెస్‌క్లబ్ కమిటి ఎన్నిక

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 (ప్రభాతవార్త)**





హుజూర్‌నగర్ నూతన ప్రెస్‌క్లబ్ కమిటి ఎన్నిక శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా ధూళిపాళ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మహేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో గౌరవ సలహాదారులుగా కామళ్ల క్రాంతికుమార్, దుగ్గి ఉష్మశ్రీ, త్రిపురం రమేష్‌రెడ్డి, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దుగ్గి విజయ్, పెందుర్తి భాస్కర్, రాపోలు నాగప్రవీణ్, కోశాధికారిగా కడియాల కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా మల్లెంపల్లి శివభిక్షం , జెట్టి తేజస్, బండి నాగేశ్వర్‌రావు, షేక్‌అజార్, కడియాల రమేష్, షేక్ నాగుల్‌మీరా తదితరులను ఎన్నుకున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి జూలై 28 (ప్రభాతవార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కా ర్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు,



బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ 2023అఫిషియల్ సెలక్షన్స్

**సూర్యాపేట, జనవరి 28,(ప్రభాతవార్త):**

సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కిరాణ మర్చంట్ అసోసియేషన్ హాల్, తాళ్లగడ్డ, సూర్యాపేటలో తేది : 30-07-2023 ఆదివారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ 2023 అఫిషియల్‌సెలక్షన్స్ ఫర్ స్టేట్ అండర్-11, అండర్-19 బాయ్స్ అండ్ గర్ల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఆదివారం ఉదయం10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చి గెలుపొందిన వారిని హైదరాబాద్‌లో జరిగే స్టేట్ సెలక్షన్స్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు యల్. సతీష్‌కుమార్ సెల్ : 8555008996, 9394753343 సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**తిరుమలగిరి 28 (ప్రభాతవార్త)**

మండలంలోని తొండ గ్రామంలో సీజనల్‌లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు పలు సలహా సూచనలు చేశారు. వర్షాలు కురిసిన నీటిని కుండలు, తొట్లు, ప్లాస్టిక్ డబ్బాలలో నిల్వ ఉండకుండా పారబోయాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు తయారై వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరు మంచినీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు చూసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళను గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

**శాలిగౌరారం 28 ప్రభాతవార్త** మహిళను గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదైనట్లు ఎస్ఐ ఉప్పల సతీష్ తెలి పారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని రామాంజపురం గ్రామానికి చెందిన సామ నర్సిరెడ్డి అతని కుమా రుడు సామ యుగేందర్ రెడ్డి,





గ్రామపంచాయతీ కారోబార్ కాసాని శ్రీనివాస్‌లు ఈ నెల 22 రాత్రి 11 గంటల సమయంలో తప్ప తాగి అదే గ్రామానికి చెందిన ఇతర వ్యక్తితో గొడవకు దిగి పెప్పర్ స్ప్రే కళ్లలో కొట్టి కొడవలితో దాడి చేయడానికి ప్రయత్నించగా అడ్డుగా వచ్చిన మహిళను గాయపరిచారు. ఆ తర్వాత రెండు గంటల వ్యవధిలో ఇతర గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామ సెంటర్‌లో కుర్చీపై కూర్చొని ఉండగా ఆ వ్యక్తి దగ్గరికి వెళ్లి దౌర్జన్యంగా 18 వేల రూపాయలను, ఏటిఎం కార్డు, మొబైల్ ఫోన్ లాక్కొని చితకబాదాడని తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆర్టీసిని పరిరక్షించాలి

**సూర్యాపేట టౌన్, ప్రభాతవార్త,** శుక్రవారం: గతంలో జరిగిన ఆర్.టి.సి సమ్మె సందర్భంగా ఆర్.టి.సి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు పరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిల పక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్.టి.సిని ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. గతంలో పల్లె వెలుగు బస్సులు అన్ని గ్రామాలకు వెళ్లాయని, నేడు 90శాతం బస్సులను నడపడం లేదని విమర్శించారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగానే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆమోదించారు. ఈ సమావేశంలో ఉస్తేల సృజన, మల్లీశ్వరి, వరికుప్పల వెంకన్న, ధనుంజయ నాయుడు, శ్రీనివాస్, చామకూరి నర్సయ్య, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో నీలి జెండా ఎగురవేస్తాం

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్‌చౌహాన్ ధీమా వ్యకత ం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ అన్నారు. 70 సీట్లు బీసీలకు కేటాయించిన ఏకైక పార్టీ బిఎస్‌పి ఒక్కటేనన్నారు. దమ్ముంటే బీసీలకు ఇచ్చే సీట్లను ప్రకటించాలనిఈ బిఆర్ఎస్ పాఈర్టకి సవాల్ విసిరారు. బహుజనుల ఓట్లతో కోదాడ నియోజకవర్గంలో గతంలో వెలమ దొరలు, తరువాత రెడ్డి దొరలు అధికారాన్ని ఏలారన్నారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు కోదాడ నియోజకవర్గానికి తమ పార్ట్ అభ్యర్థిగా రజాకార్లపై వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ వారసునిగా పిల్లుట్ల శ్రీనివాస్‌ను ఎంపిక చేశామన్నారు. కోదాడ రాజకీయాలు గందరగోళంగా ఉన్నాయని, బహుజనులంతా ఏకమై పిల్లుట్ల శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కోదాడలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్టీ కార్యక్రమాలన్నీ పార్టీ కార్యాలయం కేంద్రంగానే నిర్వహించబడతాయన్నారు.



కోదాడలో, తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్, బుడిగం మల్లేష్ యాదవ్, పిడమర్తి దశరథ, సాలె రామారావు, మాతంగి ఏసుబాబు, కంభంపాటి శ్రవణ్‌కుమార్, చింతల రమేష్, యరసాని కృష్ణ, షర్మిళ, కాంపాటి వీరస్వామి, చిన్నం ఇర్మియ, మెరే ఎల్లయ ్య, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంధాలయానికి చేయూత

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విదా ్యర్థుల సౌకర్యార్థం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు వారు సీలింగ్ ఫ్యాన్లు, మినరల్ వాటర్ కూలర్ వంటి మౌళిక వసతులు కల్పించడ ం అభినందనీయమని గ్రంధాలయ చైర్మన్ రహీం అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాపూజి శాఖ గ్రంధా లయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి గ్రంధాలయానికి చేయూతను అందించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలమని, విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తమ గ్రంధాలయానికి స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు వారు, దాతలు అందించిన సహ కారం మరువలేనిదన్నారు. అనంతరం గ్రంధాలయానికి



చేయూత నందించిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, చారుగండ్ల రాజశేఖర్, బడుగుల సైదులు, సాంబశివరావు, పైడిమర్రి రామారావు, పందిరి సత్య నారాయణ, వెంపటి ప్రసాద్, శేషుకుమార్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

*నడిగూడెం, జూలై 28 ప్రభాతవార్త*



9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కలను శుక్రవారం పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తుండడంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి ఆరు మొక్కలను సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్స య్య, పలువురు వార్డు సభ్యులు పంపిణీ చేశారు. ఈ మొక్కలను ఇ ంటి పరిసరాల్లో నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కల పంపిణీ ప్రారంభించారు. వర్షాలు కురవడంతో హరితహారం కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నారు.

## శుద్ధి చేసిన నీటిని తాగాలి

*నడిగూడెం, జూలై 28 ప్రభాతవార్త*



భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మంచి నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న ందున ప్రజలు శుద్ధి చేసిన నీటిని తాగాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. అంటు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగితే డయేరియా బారిన పడకుండా ఉండవచ ్చన్నారు. అధికారులు గ్రామాల్లో క్లోరినేషన్ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

## యువ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్న నియోజకవర్గ ప్రజలు

*మునగాల, జూలై 28 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు యువ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం 10వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జగన్నాథపురం, నర్సి ంహులగూడెం, రేపాల, సీతా నగరం గ్రామాల్లో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్ ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ కోదాడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు పరిపాలించిన ప్రజా ప్రతినిధుల వారసత్వ పాలన, కుటుంబ పాలన పోయి యువ నాయకత్వ పాలన రావాలనే దిశగా ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. జగన్నాథ పురం గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతునా ్నరన్నారు. అత్యవసర సమయాల్లో హాస్పిటల్‌కు వెళ్లేలోగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ

*చిట్యాల, జూలై 28 ప్రభాతవార్త*



మొహర్రం పండుగ త్యాగానికి ప్రతీక అని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ దంపతులు పీర్లకు బెల్లం, ఊదు సమర్పించి దట్టి కట్టారు. త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని, హిందూ ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.




## పట్టణంలో భారీ ట్రాఫిక్ జామ్

*కోదాడ టౌన్, జూలై 28 ప్రభాతవార్త*



65వ నెంబర్ జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగడంతో కోదాడ పట్టణంలో గురువారం అర్ధరాత్రి నుండి భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఎన్‌టిఆర్ జిల్లా ఐతవరం వద్ద మున్నేరు వాగు 65వ నెంబర్ జాతీయ రహదారిపై నుండి ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిపివేయడంతో కోదాడ పట్టణంగా హుజూర్‌నగర్, మిర్యాలగూడ వైపు వాహనాలను మళ్లించడ ంతో రహదారికి ఇరువైపులా సుమారు 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చోటుచేసుకుంది. తేలికపాటి వాహనాలను పట్టణంలోకి అనుమతించడంతో శుక్రవారం పట్టణంలో ప్రధాన రహదారి రద్దీగా కనిపించింది. కోదాడ ప్రాంతం నుండి వైద్య, వ్యాపార పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో విజయవాడకు రాకపోకలు కొనసాగిస్తారు. టిఎస్ ఆర్‌టిసి విజయవాడ ఆపై పట్టణాలకు వాహనాలను నిలిపివేయడంతో ముందస్తు సమాచారం లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్నేరు వాగు ఉధృతి తగ్గి రాకపోకలకు అనుకూలంగా మరొక రోజు పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*కోదాడ టౌన్, జూలై 28 ప్రభాతవార్త*

ఇన్నాళ్లు వర్షాల కోసం ఎదురు చూసిన రైతన్న పరిస్థితి గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా తయారైందని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఇన్నాళ్లు వర్షాలు పడాలని కోరుకున్న రైతు ఇప్పుడు ఆగితే బాగని తలుస్తున్నాడన్నారు. బావులు, బోర్ల కింద అరకొరగా సాగు చేసిన పొలాలు వర్షపు నీటితో మునిగి పోయాయన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షపు నీటి వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు వేసిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే నీటి మునిగిన పంటలను సందర్శించి పూర్తి స్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. ఈ సందర ్భంగా నష్టపోయిన పత్తి, మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ. 20 వేలు, ఇతర పంటలకు ఎకరాకు రూ. 15 వేలు చొప్పున పరిహారం అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో నెలకొన్న వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ కోట మధు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎడతెరపి లేని వర్షాలకు వరద నీరు ఆగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులచే వెంటనే జెసిబి సహాయంతో గూనలు ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీనాని, దొంగరి సుధా కర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, నాగబ్రహ్మాచారి, శేఖర్, మీరా, వార్డు ఆఫీసర్ రాజయ్య, వార్డు జవాన్ కిషోర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్



వేములవాడ, ప్రభాతవార్త :

గత 23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని 12769 గ్రామాల 50 వేల మంది కార్మికుల సమ్మె చేస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటు అని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తున్న కార్మికులకు భీమ్ ఆర్మీ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా కనీస వేతనాలు లేక చాలీ చాలనీ జీతాలు 8 వేల రూపాయలతో ఇంటిని పోషించలేక నానా అవస్థలు పడుతున్నారని, కరోనా వంటి సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ఊరికి సేవలం దించారని, మోడీ స్వచ్ఛ భారత్, కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత వంటివి చిత్తశుద్ధితో అమలు చేశారని, నూటికి 90 శాతం కార్మికులు దళితులు ఉన్నారని కాబట్టే ప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి కార్మికుల డిమాండ్లను జీవో నెంబర్ 60 కనీస వేతనాల ప్రకారం 19 వేతు జీతాలు పెంచాలని, గ్రామపంచాయతీ నుండి కాక నేరుగా వారి అకౌంట్లో జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డు ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం తొలగించి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు మహేష్, రాకేష్, అజయ్, పంచాయతీ కార్మికులు శేఖర్, మహేష్, ఎల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సిఐ, ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య

తంగళపల్లి, ప్రభాతవార్త :



కొత్తగా విధుల్లో చేరిన సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లును వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, వేణుగోపాల్‌పూర్ సర్పంచ్ కాయితి బాలయ్య, బిఆర్ఎస్ నాయకులు సిద్దన్నలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపదలో అండగా నిలిచిన కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్

## - ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వివాహిత వైద్యానికి 10 వేలు ఆర్థికసాయం



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు 3వ వార్డు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్. వేములవాడ పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీకిఇ చెందిన రాశి అనే వివాహిత తన భర్త తనను అత్తగారింటికి తీసుకుపోవడం లేదనే మనస్తాపంతో రెండు నెలల క్రితం టాయిలెట్ క్లీనర్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లోని పలు ఆసుపత్రులు తిరిగి లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అయినప్పటికీ రాశి ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడం, కుటుంబ సభ్యుల చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో వేములవాడ పట్టణంలోని ఆనందరెడ్డి ఆసుపత్రికి తీసుకువచి ్చ చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ విజయ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శింరి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడంతో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం పదివేలు ఆర్థికసాయం అందించారు. రాశికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యుల సాయంతో రాశిని కరీంనగర్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన..

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కోలా చంద్రం, మండల ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యురాలు లింగంపల్లి కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షులు కంసాని రవీందర్, ఆత్మకూరు తిరుపతి, పెంట రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టలను పరిశీలించి అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీపీ పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని సారంపల్లి, ఒబులాపూర్ గ్రామాలలో చెరువు కట్టలు తెగే ప్రమాదం ఉందని స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకొని మండల ఎంపీడీవో లచ్చాలు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు కట్టలను ఎంపీపీ పడగల మానస పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల కలగకుండా ఆరష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టులను పరిశీలించడం జరిగిందని, వాటి మరమ్మ తుల కోసం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు కొయ్యడ రమేష్, నందగిరి నర్సయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపిడివో లచ్చాలు, ఇరిగేషన్ ఏఈ రాహుల్ లి.జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, మైనార్టీ నాయకులు ఎండీ హమీద్, నాయకులు కొత్త సంతోష్ గౌడ్, వంగ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

## - 23వ రోజుకు చేరిన నిరవదిక సమ్మె



వేములవాడటౌన్, ప్రభాతవార్త :

తమ సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ చేపట్టిన నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరుకోగా శుక్రవారం కార్మికులు ఉరివేసుకుని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు దుండ్రపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల మహేష్, బెజగం రాజశేఖర్, మానువాడ పరమేష్, కంసాని రాజనర్సు, ఆలుగొండ ఎల్లయ్య, రూరల్ మండల అధ్యక్షుడు మల్లారం గంగరాజు, ప్రధాన కార్యదర్శి అచ్చ కాంతయ్య, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కార్పెట్ కవర్లు, హైజ్జక్ కిట్లు పంపిణీ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు వర్షానికి కురుస్తుండడంతో వారికి రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో కార్పెట్ కవర్లను, బీద విద్యార్థులకు హైజ్జక్ కిట్లను ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సభ్యులతో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ క్లబ్ సభ్యులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, వైస్ చైర్మన్ ప్రయాకర్‌రావు, వేణుకుమార్, సెక్రటరీ శివ, క్యాషియర్ బుడిమే శివప్రసాద్, ఆదర్శ క్లబ్ అధ్యక్షులు మోర కిరణ్, ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, సామల శ్రీనివాస్, బాలు, ప్రభాకర్, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా జడ్పీటిసి బియ్యం వితరణ...

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలో రామచంద్రాపూర్ గ్రామం లో మొహర్రం(పీరీల) పండుగను పురస్కరించుకొని జడ్పీటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి ముస్లిం సోదరులకు 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే జడ్పీటిసి మొహర్రం పండుగ సందర్భంగా బియ్యాన్ని అందజేసినట్లు బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. మొహరం పండుగకు బియ్యాన్ని అందజేసిన జడ్పీటిసికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసపల్లి సరస్వతి రామచంద్రం, అనిల్‌రెడ్డి, రషీద్, విజయ్, అఫ్రోజ్, గంధం శ్రీనివాస్, గడం రామచంద్రం, ముస్లిం సోదరులు మాలంగు, జాపర్, నజీర్, అక్తర్, మదర్ సాబీర్ తదితరులు ఉన్నారు.



# బాలచందర్‌ను అభినందించిన ఎమ్మెల్యే భగత్

## సమస్యల పరిష్కారానికి కృషి

*నాగార్జునసాగర్,జులై 28, ప్రభాతవార్త:*

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్‌కు చెందిన విద్యార్థి మేరావత్ బాలచందర్ ఐఐటి ఖరగ్‌పూర్‌లో సీట్ పొందడం అభినంద నీయమని నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్రవారం హాలియా క్యాంపు కార్యాలయంలో ఐఐటి ఖరగ్‌పూర్‌లో సీట్ సాధిం చిన మేరావత్ బాలచందర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు ప్రఖ్యాత విద్యాసంస్థ ఐఐటి వంటి సంస్థల్లో ఉన్నత చదువులు చదివేందుకు సీట్ పొందడం అభినందనీయమని అన్నారు. నాగార్జునసాగర్ వంటి మారు మూల గ్రామీణ ప్రాంత కళాశాలలో మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న ప్రధానా చార్యులు, అధ్యాపకులను, సిబ్బందిని ఆయన కొనియాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల సమస్యల పరిష్కారం కోసం తన వంతుకృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ పాలి టెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించిందని



తద్వారా మరింత నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిఎం ఫౌండేషన్ వారు మీరా వత్ బాలచందర్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ధారా పాండయ్య, అధ్యాపకులు చింతపల్లి వెంకటయ్య, ప్రసన్న లక్ష్మి, ఉపేంద్రచారి, యాదగిరి, సోమయ్య, మజీద్ అలీ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నోటీసులు అప్రజాస్వామ్యం

## .... ఎస్ఎఫ్ఐ

*దేవరకొండ,28జులై,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిఈవో అనుమతి లేకుండా బయటి వ్యక్తులు రావద్దని నోటీసులు ఇవ్వడం సరికాదని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. విద్యాశాఖ నుండి నోటీసులు జారీ చేసిన సందర్భంలో బుడిగ వెంకటేష్ విలేకరులతో మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో, కెజిబివిలో, మోడల్ స్కూల్లోకి డిఇవో అనుమతి లేకుండా బయటి వ్యక్తులు లోనికి రాకూడదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసే ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ విద్యార్థులకు సరైన వసతులు కల్పిసేనత బయటి వ్యక్తులు విద్యాసంస్థల్లోకి రావల్సిన అవసరం ఏముంటుందని ఆయన ప్రశ్నిం చారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటకీ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయలేదని, మధ్యా హ్న భోజన నిధులు ఇవ్వకపోవడంతోపాటు ,ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, పాఠశాల భవనాల్లో సరైన వసతులు కల్పించకపోవడం, తదితర అనేక




సమస్యలు ఉన్నాయని వీటిని ప్రశ్నించే హక్కు విద్యార్థి సఘాలకు ఉన్నదని తెలుసుకోవాలన్నారు. విద్యాశాఖ నోటీసులు జారీ చేయడంపై విద్యార్థి సంఘాలు అధికారుల తీరును తీవ్రంగా ఖడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, నాయకులు అంజ నేయులు, అశోక్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని బిసి కాలనీకి చెందిన పంతంగి శివశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి తమ వంతు సమాయంగా 2005-06 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.71 వేల ఆర్థిక సహాయంను మృతుని భార్యకు శుక్రవారం అందజేశారు. తమవంతుగా ఇక ముందు ఆ కుటుంబానికి తమ వంతు సహాయ సహకాలు అందజేయడం జరుగుతుందని పూర్వ విద్యా ర్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి.అజాం, బద్దం భరత్, తోర్పునూరి లింగస్వామి, సుర్వి మహేష్, కాలెట్ల రాజు, కైరంకొండ నవీన్, అమృతం తదితరులున్నారు.

# నరేష్ మృతి బాధాకరం

## ...ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

*దేవరకొండ,28జులై,ప్రభాతవార్త:*



దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి చెందిన ఏకుల నరేష్ మృతి బాధా కరం అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్ మండల కార్యదర్శి చాట్ల రాములు అన్నారు.శుక్రవారం తెలుగుపల్లి గ్రామం లో నరేష్ చిత్రపటానికి నివాళులర్పించి , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహా యం అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.వారి వెంట బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ మండల కార్య దర్శి చాట్ల రాములు,గ్రామ శాఖ అధ్యక్షుడు మాదనమోని మల్లయ్య మైనం పల్లి ప్రవీణ్, బయ్యా పెద్దలు, బొడ్డుపల్లి అనిల్, మైనంపల్లి మహేష్, లక్ష్మయ్య, చాట్ల శంకర్, తదితరులు ఉన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న బాలునాయక్

*చింతపల్లి,28జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మునుకుంట్ల శ్రీకాంత్‌గౌడ్ దశ దిశకర్మలో మాజి ఎమ్మెల్యే ,పిసిసి ప్రధానకార్యదర్శి నేనా వత్ బాలు నాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు దంజీవ్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి లెండల మోహన్‌రావు, వైస్ ఎంపిపి యదిగౌడ్, మాజి ఎంపిపి రవినాయక్, జంగయ్య గౌడ్, అశోక్,బాబాన్న, నర్సింహాగౌడ్, చక్రునాయక్, ఎన్ఎస్‌యుఐ నాయకులు నేనావత్ కుమార్‌నాయక్, మధు,తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులు పరిశీలించిన కమీషనర్

*నల్లగొండటౌన్ జూలై 28 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణంలోని 48వ వార్డులో శుక్రవారం ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి శివాజీ సర్కిల్, అక్కడ నుంచి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వరకు నిర్వహించిన నేషనల్ క్లీన్ హెయిర్ ప్రోగ్రామ్ రూ.70 లక్షల నిధుల ద్వారానిర్వహించిన డ్రైన్ పనులను మున్సిపల్ కమీషనర్ రమణాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌జి కాలనీపార్క్ అభివృద్ధి కి రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం చేయాలని తెలి పారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ కమీషనర్ కెవి.రమణా చారి కోరారు. హరిత శుక్రవారం కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ కాలనీ ప్రజల తో ఎన్‌జి కాలనీపార్క్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సి లర్ యామ కవిత దయాకర్, ఏసిపి నాగిరెడ్డి, మున్సిపల్ డీఈ అశోక్, వెంకన్న, మున్సిపల్ ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీఇన్‌స్పెక్టర్ నాగరాజు, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

## - కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి




*నల్లగొండటౌన్ జూలై 28 ప్రభాతవార్త*

కేం ద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కేం ద్ర కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటంలోకార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం సిఐటియు నల్లగొండ జిల్లా కమిటి సమావేశం దొడ్డి కొమరయ్యభవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. 1948 కనీస వేతనాలచట్టం ప్రకారం రూ.26వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, కార్మిక హక్కులపై దాడి, అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజలందరి సమస్యలపై 11 కేంద్ర కార్మిక సంఘాలు ఆగష్టు 9న కి్వట్ఇండియా ఉద్యమస్పూర్తితో సేవ్ ఇండియా నినాదంతో జిల్లా కలెక్టరేట్ల ముందు ఆగష్టు 10న ఆర్‌డివో కేంద్రాలలోజరిగే ధర్నాలలో కార్మికవర్గం పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్,జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుత సైదయ్య, దండెంపల్లి సత్తయ్య, మల్లు గౌతంరెడ్డి, కానుగు లింగస్వామి, పెంజర్ల సైదులు, కరీమున్నీసాబేగం, అద్దంకి నర్సింహ, పోలె సత్యనారాయణ, దయానంద్, బీమగాని గణేష్, సలివోజు సైదాచారి, వరికుప్పల ముత్యాలు, సాగర్ల యాదయ్య, సుందరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వడ్డేపల్లి సైదులు మాతృమూర్తి వడ్డేపల్లి చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం చంద్రమ్మ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేశం పార్టీ నాయకులతో కలిసి రూ. 5 వేల నగదును భాదిత కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షులు ఆవుల రమేష్, వార్డు సభ్యులు మామిడి నగేష్, మాజీ సర్పంచ్ వలిగొ ండ సోమయ్య, మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, నాయకులు రొండి శంకరయ్య, బక్కతట్ల వెంకన్న, రొండి వెంకటేష్, కొండ శేఖర్, చొల్లేటి సతీష్, మహ్మద్ ఉమర్, దేశపాక శ్రవణ్, కట్టెల లింగస్వామి తదితరులు ఉన్నారు.

# లక్ష్మయ్య మృతికి మండలి చైర్మన్ గుత్తా నివాళి

*చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గ్రామంలోని లక్ష్మయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర మ్రన్ గుత్తా అమిత్‌రెడ్డి పంపించిన రూ. 10 వేల నగదును ట్రస్టు సభ్యులు భాదిత కుటుంబానికి అంద జేశారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, నాయకులు జనపాల శ్రీనివాస్, ఉయ్యాల నరేష్, వేముల లింగయ్య, మర్రి రమేష్, మర్రి అశోక్, నడి ంపల్లి గోపాల్, అనంతుల శంకరయ్య, రూపని ఎల్లయ్య, సోమనబోయిన వెంకన్న, పోలగోని శంకరయ్య, వేముల లింగయ్య, శేషయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నందుకు కృతజ్ఞతలు

*నార్కట్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త*



తమ గ్రామాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శ్రమిస్తున్న నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు మండలంలోని చిప్పలపల్లి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యంపు కార్యాయలంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామానికి బిటి రోడ్డు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి చిరుసన్మానం చేశారు. అదే విధంగా గ్రామంలో గౌడ్ కమ్మునిటీ హాలు నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి అన్ని గ్రామాల్లో కూడా పూర్తి అభివృద్ధికి కృషి చేస్తున్నానని ప్రజల అవసరాలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# భీమారం బ్రిడ్జిపై నుంచి రాకపోకల నిలుపుదల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు వారి హెచ్చరిక



**కేతేపల్లి, జులై 28, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం భారీ వర్షాల కారణంగా మూసీ నది నుంచి భారీగా వరద నీరు దిగువకు వదలడంతో భీమారం బ్రిడ్జిపై నుండి నీరు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుంది. సూర్యాపేట నుండి వచ్చే ప్రజలు భీమారం బ్రిడ్జి నుండి కాకుండా వేరే వైపు వెళ్ళేలా అలాగే మిర్యాలగూడ నుండి భీమారం మీదుగా సూర్యాపేట వైపుగా వచ్చే ప్రజలు వేరేవైపున వెళ్ళవలసిందిగా పోలీసు వారు సూచించారు. వాహనదారులు బ్రిడ్జిపై నుండి ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సమీప గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మూసి వైపుగా వెళ్ళకూడదని తెలుపుతూ అత్యవస పరిస్థితుల్లో కలెక్టర్ కార్యాలయంలోని హెల్ప్‌లైన్ సెంటర్ నెంబర్ 6281492368తో పాటు పోలీసు వారి డయల్ 100 ను సంప్రదించాలన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు. ఈ బందోబస్తులో ఆర్ఐ సతీష్, ఏఆర్ఐ ఆదిరెడ్డి, ఏఆర్ఎస్ఐ లక్ష్మణ్, ఏఆర్పిసి బాబు, కేతేపల్లి పిసి శ్రీనివాస్, భీమారం గ్రామపంచాయతీ సిబ్బంది కోటమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైద రవీందర్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలి

*చిట్యాల, జూలై 28 ప్రభాతవార్త*



గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న దైద రవీందర్‌కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి నాయకులను కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకర్గంలోని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాపాడుకుంటున్న దైద రవీందర్‌కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవావ్లని కోరారు. ఈ సమావేశంలో చిన్నకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, ఆరెగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నాగంపల్లి కిషోర్, ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, వనిపకాల మాజీ సర్పంచ్ కట్టంగూరి మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మామిడి నగేష్, ఓర్సు శ్రీను, నందిపాటి మహేష్, శ్రవణ్, మెట్టు అశోక్, అమర్, కొండ శేఖర్, కేకే చారి, నూతి తిరుమలేష్, సాగర్ల రాజులు ఉన్నారు.

# భిక్షాటనతో నిరసన తెలిపిన కార్మికులు

*నార్కట్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త*

తమ ఉద్యోగాలకు భద్రత కల్పించి అర్హులకు పదోన్నతులు కల్పించడంతోపాటు జీవిత భీమా అమలు చేసి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలంటూ గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె నేటికి 23 రోజులకు చేరినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేసి తమ డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వానికి నివేదించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే తర్చాలని కోరారు.



# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

*నకిరేకల్, జూలై 28 ప్రభాతవార్త :*



రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో శుక్రవారం గ్రామశాఖ అధ్య క్షుడు చింత పున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మే ళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల శేఖర్, తాటిపాముల కృష్ణయ్య, కల్లెపల్లి రాములు, రవి, విజయ్, లెనిన్, నరేష్, ఉపేందర్, యాదగిరి, వెంకన్న, తేజ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# 4వ వార్డులో మొక్కలు పంపిణి

*నకిరేకల్, జూలై 28 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర హరితహారం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని 4వ వార్డు సంతోష్‌నగర్‌లో శుక్రవారం వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఇంటింటికి మొక్కలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగికార పరమేష్, చెంచల యాదగిరి, మల్లేషం, యాదయ్య, రాము, అమృతయ్య, ఉపేంద్రమ్మ, నాగరత్నమ్మ, సైదమ్మ, రామోజి, యాదగిరి, సాయి తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ

## కట్టంగూర్ జడ్పిటిసి తరాల బలరామ్



**కట్టంగూర్, జూలై 28, ప్రభాతవార్త** హిందూ, ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహరం పండుగ అని జడ్పిటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మునుకుంట్లలో జరిగిన మొహరం పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లా డుతూ అన్ని మతాల ప్రజలు సామరస్యంగా జరుపుకునేది 'మొహర్రం' దీనిని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతకు ముందు ముస్లిం మతపెద్దలు ఆయనకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు వల్లపు రమేష్‌యాదవ్, సత్యనారాయణ, చౌడంపల్లి వీరేష్, నర్సింహ, షేక్ మహ్మద్, షేక్ సలీం, బాబా, ముస్లిం యువకులు అధిక సంఖ్యలో ఉన్నారు.

# ద్వీపకల్పంగా మారిన రాజాపేట

- తెగిన రహదారులు, రోడ్డు దాటనివ్వని వరదలు
- అప్రమత్తమైన సహాయక చర్యలు చేపట్టిన అధికారులు



**రాజాపేట, ప్రభాతవార్త :** గత నాలుగు రోజులుగా దంచికొడుతున్న వానలతో రాజాపేట ద్వీపకల్పంగా మారిపోయింది. కేవలం జగదేవపూర్ రోడ్డు మార్గాన మాత్రమే ప్రయాణించే పరిస్థితి నెలకొని ఇతర మార్గాలన్ని నీటి ప్రవాహాలతో రోడ్డు దాటకుండా నెలకొన్నాయి. రేణిగుంట బేగంపేట గ్రామాల మధ్య డ్యాం సమీపంలో రహదారి తెగిపోయి అట్టి ప్రవాహం పొట్టిమర్రి రోడ్డు డ్యాం దాటకుండా చేయడంలో ఆ రెండు దారులు కూడా అధికారులు మూసివేశారు. వెంకటాపురం రఘునాథపురం గ్రామాల మధ్య నీటి ప్రవాహంతో పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్డు కొట్టుకుపోయింది. అంతకు ముందు నుండి వెంకటాపురం వద్ద వాగు దాటే పరిస్థితి లేకపోవడంతో అంతకు ముందు రోడను నుండి వెంకటాపురం వద్ద వాగు దాటు పరిస్థితి లేకపోవడంతో అప్పటి నుండి కూడా ప్రయాణాలు నిలిపివేశారు. నిమిల సోమవారం పారుపల్లి కుర్రారం గ్రామాల పరిధిలోని వాగులు, మోకాళ్ళ లోతు నీటితో ప్రవహిస్తుండడంతో రహదారులు మూసివేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పలు దఫాలుగా తహసిల్దార్ పొదిల రవికుమార్, ఎస్సై సుధాకర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్, ఆర్ అండ్ బీఏఈ భగత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు. సంబంధిత సిబ్బందితో ప్రమాదకర రోడ్లను దాటకుండా చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 30 నివాస గృహాలు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. నాలుగు విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. మూడు కుటుంబాలను తాత్కాలికంగా పునరవాస కేంద్రాలకు తరలించారు. విద్యుత్ షరఫరాలో అంతరాయం లేకుండా ఏఈ చంద్రశేఖర్ చర్యలు తీసుకున్నారు. దూది వెంకటాపురం రఘునాథఫురం గ్రామాల మధ్యతెగిన రోడ్డును పంచాయతీరాజ్‌శాఖ ఏఈ పూర్ణచందర్ తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. ఎంపీపీ గోపగాని బాలమణియాదగిరిగౌడ్, జాలసర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఆర్ఐ సలీం, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, రేణిగుంట సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, బేగంపేట సర్పంచ్ పంబ కరుణాకర్, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ ఏవో మాధవి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షణలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు కొనసాగించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడుతూ .. పరిస్థితులను అడిగి తెలుసుకుని సహాయక చర్యలకు ఆదేశించారు.






## పోడుభూముల పట్టాలతో గిరిజనుల జీవితాలలో వెలుగులు ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, 28జులై, ప్రభాతవార్త:



పోడుభూములకు పట్టాలను పంపిణి చేసి గిరిజనుల జీవితాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ వెలుగులు నింపుతున్నారని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోడుభూముల పట్టా పాస్‌బుక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోడు భూముల విషయంలో గతంలో అటవీ సిబ్బందికి, పోడు రైతులకు ఘర్షణలు జరిగేవని, ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా రైతుల హక్కులు కాపాడేందుకు ప్రభుత్వం పట్టాలు ఇస్తుందన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి అన్నిరకాల సౌకర్యాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. పోడు పట్టాలు పంపిణి చేయడంలో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. వీటితోపాటు రైతుబంధు, రైతుబీమా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, అర్వపల్లి నరసింహ, వేముల రాజు బాలు, నాగు, ఎర్ర యాదగిరి, చందు, శ్రీనివాస్‌యాదవ్, బొడ్డుపల్లి కృష్ణ, స్వామినాయక్, తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు వసతి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే



నార్కట్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త

కొన్ని సంవత్సరాల పోరాట ఫలితంగా నార్కట్‌పల్లి మండలానికి మంజూరైన జూనియర్ కళాశాలను మంజూరు చేయించిన నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య విద్యార్ధుల సౌలభ్యం కోసం హాస్టల్ వసతిని కూడా మంజూరు చేయించారు. శుక్రవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపి విద్యార్థులు స్థానికంగా ఉన్న బిసి హాస్టల్‌లో సోమవారం నుండి దరఖాస్తు చేసుకుని ఇక్కడే ఉండి తమ విద్యను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. బిసి విద్యార్థులతో పాటు ఎస్సీ, ఓసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్ల వారీగా సీట్లను కేటాయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మండల పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రద్ధ తీసుకుని దూరప్రాంతాలనుండి వచ్చే వారి కోసం వసతి సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల కళాశాల యాజమాన్యం అదేవిధంగా పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులు , తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టాఫీసు ద్వారా ఏటియం కార్డులు జారీ చేయాలి : కలెక్టర్ ఆర్.వి కర్ణన్



నకిరేకల్, జూలై 28 ప్రభాతవార్త : పోస్టాఫీస్ ద్వారా ఏటియం కార్డును జారీ చేసి ఖాతాదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. నకిరేకల్‌లోని కడపర్తిరోడ్డులో పోస్టాఫీస్ కార్యాలయంను, తహశీల్దార్ కార్యాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోస్టాఫీసులో ఎక్కువ రద్దీ ఉన్న నేపథ్యంలో ఖాతాదారులకు ఏటియం కార్డులు జారీ చేసి ఖాతాదారులకు సులభంగా డబ్బులు తీసుకునేలా సేవలందించాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్, రిటర్నింగ్ అధకారి కుష్బు గుప్తా, ఆర్‌డివో రవి, తహశీల్దార్‌లు ప్రసాద్ నాయక్, మధుసుదన్, ఇరిగేషన్ ఇంజనీర్లు స్వప్న, నకిరేకల్ డిటి శ్రీనివాస్, ఆర్ఐలు రాంప్రసాద్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్స్ రేషనలైజేషన్ ప్రక్రియ పై టెలికాన్ఫరేన్స్ జిల్లా కలెక్టర్



**సూర్యాపేట, జనవరి 28, ప్రభాతవార్త:** అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు నాలుగు నియోజకవర్గాల తాసిల్దార్లతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్ల నివేదికలను సమర్పించాలన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోవు ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పకడిబందీగా ఉండాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక ,ఆర్డీవోలు సూర్యాపేట చారి, హుజూర్నగర్ జగదీశ్వర్ రెడ్డి, కోదాడ సూర్యనారాయణ, నాలుగు నియోజకవర్గాల తాసిల్దారులు జయశ్రీ, వెంకన్న, రాంప్రసాద్, శ్రీనివాస్ శర్మ , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్.ఎస్.టి.పి ని పరిశీలించిన అడిషినల్ కలెక్టర్ చెక్క ప్రియాంక



**సూర్యాపేట, జనవరి 28, ప్రభాతవార్త:** సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపెట నందు నిర్మాణము చేసిన ఎఫ్.ఎస్.టి.పి ని శుక్రవారం అడిషినల్ కలెక్టర్ శ్రీమతి. చెక్క ప్రియాంక పరిశీలించారు ఎఫ్.ఎస్.టీ.పి వివరాలను అడిగితెలుసుకున్నరు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పి.రామానుజుల రెడ్డి. ఎఫ్.ఎస్.టీ.పి గురించి తేలియజేసారు. వారితో పాటుగా సిబంది ఉన్నరు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన డిఎస్పీ, ఆర్డీవో



అనంతగిరి, జూలై 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోండ్రియాల, కిష్టాపురం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, డిఎస్పీ ప్రకాష్‌యాదవ్‌లు పరిశీలించారు. పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగు దాటేందుకు ఎవరూ ప్రయత్నించరాదని సూచించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాలేరు వాగుకు భారీగా వరద నీరు రావడంతో పాలేరు వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. వారి వెంట ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడి చిత్తడే





## నీళ్ళు నిలిచి అంబేద్కర్ చౌరస్తాలో ఆగమాగం

### సమస్యలు పరిష్కరించాలంటున్న స్థానికులు

**రామన్నపేట, జూలై28 ప్రభాతవార్త :** ఒకప్పుడు నియోజకవర్గంగా వెలుగొంది మహామహా నాయకులు ఇక్కడి నుండి పదవులు చేపట్టి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను శాసించిన ఘనత రామన్నపేట ప్రాంతానిది. కాని నేడు డీ లిమిటేషన్‌లో భాగంగా నియోజకర్గాన్ని కోల్పోయి పేరు గొప్ప-ఊరు దిబ్బ అన్న చందంగా మారిందని చెప్పొచ్చు. ప్రస్తుతం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పలు సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా వరా ్షకాలం కావడంతో తేలికపాటి వర్షాలకే చెత్తా చెదారం పేరుకుపోయి దర్గంధం వెదజల్లుతుండటంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో డ్రైనేజీ నీటితో పాటుగా వరద నీరు నిలిచిపోయి పలువురు రోగాల బారిన వడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



మండల స్థాయి, గ్రామస్థాయిలో ఎందరు ప్రభుత్వ అధికారులు మారినా చేస్తాం, చూస్తాం అని చెప్పడం తప్ప ఆచరణలో ఎవరూ చూపెట్టడంలేదని, వర్షాకాలంకు తోడుగా పందులు స్వైర విహారం చేస్తుండటంతో సీజనల వ్యాధులకు ప్రజలు గురవకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**నకిరెకంటి నర్సింహ, బిఎస్పీ నాయకులు :**



ఎస్సీ కాలనీలో భువనగిరి-చిట్యాలకు వెళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ చౌరస్తాలో వర్షపు నీరు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడమే కాకుండా నిత్యం ప్రమాదాలు జరిగి వాహన దారులకు గాయాలపాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి ప్రమాదాలను నివారించాలి.

# మూడు విడతల్లో తొలిమెట్టు శిక్షణ

**నడిగూడెం, జూలై 28 ప్రభాతవార్త**

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మండల స్థాయిలో ఎఫ్ఎల్ఎన్(తొలిమెట్టు) శిక్షణ మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి విడత ఆగస్టు 2, 3 తేదీల్లో తెలుగు సబ్జెక్టులో శిక్షణ ఉంటుంది. రెండవ విడత ఆగస్టు 4, 5 తేదీల్లో గణిత సబ్జెక్టులో, మూడవ విడత 7, 8 తేదీల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో శిక్షణ ఇవ్వనున్నారు. సౌకర్యాలతో కూడిన శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలి. మండల స్థాయి ప్లానింగ్ సమావేశం ఈ నెల 31న నిర్వహించుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు కోర్సు డైరెక్టర్లుగా వ్యవహరిస్తారు. ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ ఇంచార్జిగా వ్యవహరిస్తారు. మండల విద్యాశాఖ అధికారులు ఒకటి కంటే ఎక్కువ మండలాలకు ఇంచార్జి భాధ్యత వహిస్తున్నప్పుడు ఆయా మండలాల ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్లను కోర్సు డైరెక్టర్లుగా నియమించి సీనియర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులను ఇంచార్జిగా నియమించాలి. దశల వారీగా శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయుల జాబితాను ముందుగా సిద్ధం చేసుకోవాలి. శిక్షణ సమయం లో పాఠశాలలను మూతవేయకూడదు. భోదిస్తున్న సబ్జెక్టులకు ఉపాధ్యా యులు శిక్షణకు హాజరు కావాలి. శిక్షణా సమయంలో సాధారణ సెలవులు మంజూరు చేయరు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్స్, స్కూల్ అసిస్టె ంట్లు, ప్రాథమిక తరగతులకు భోదిస్తే శిక్షణకు తప్ప నిసరిగా హాజరు కావాలి. 1-5వ తరగతి పాఠ్య పుస్తకాలతో ఉపాధ్యా యులు హాజరు కావాల్సి ఉంటుంది. ఉదయం 9:30 గంటలకు శిక్షణ ప్రారంభమై సాయంత్రం 4:30 గంటలకు ముగుస్తుంది. విద్యార్థుల్లో అభ్యసన సామ ర్థ్యాలను పెంపొందించేందుకుగాను తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కనులకింపుగా మొహరం వేడుకలు



-విచిత్ర వేషధారణలతో మొహరం సంబురాలు

-చూపరులను ఆకట్టుకున్న ఆటపాటలు

**వలిగొండ, ప్రభాతవార్త :** మొహర్రం సంబురాలలో భాగంగా గురువారం వలిగొండ మండలం కేంద్రంలో వలిభాష గుట్టను బీబీనగర్ మండలంలోని బీబీనగర్ మండలంలోని జంపల్లి గ్రామం చింతబోటి తండాకు చెందిన సుమారు 25 మంది యువకులు విచిత్ర వేషధారణ ధరించి వలిగొండ కొండను ఎక్కి వలిభాష, శివున్ని దర్శించుకున్నారు. అనంతరం వలిభాష పీర్ల కొట్టం వద్ద అలావా చుట్టూ ఆటపాటలతో ఆడి చూపరులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముదావర్ దాదమియా, చింతబోటి తండా ముదావర్, రాగీర్ తదితరులు పాల్గొన్నారు.





# గొంగిడి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు



**రాజాపేట, ప్రభాతవార్త :** ఆలేరు పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో ఆలేరునియోజకవర్గం యువతి, యువకులు మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేస్తూ బంగారు అవకాశాన్ని ప్రభుత్వ విఫ్ అండ్ ఆలేరు ఎమ్మెల్యే టెస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అందజేస్తున్నట్లు రాజాపేట మండల టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం రాజాపేట మండలం నుండి ధరఖాస్తులను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 18 సంవత్సరాలు ఎనిండిన యువతీ, యువకులకు ద్విచక్ర, 4విల్లర్ డ్రైవింగ్ లైసెన్స్‌లను మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సొంత నిధులతో అందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు సంబంధించిన మండలాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజాపేట మండలం సంబంధించి ప్రత్యేక కౌంటర్‌లో యువతి, యువకులకు అప్లికేషన్ పత్రాలను అందిస్తున్న రాజాపేట మండలం బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ .. రాజాపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా 800 వందల అప్లికేషన్‌లు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ కార్యదర్శి శ్యామల రమేష్, యువజన నాయకులు మిట్ట కార్తీక్‌గౌడ్, మన్నె ప్రభాకర్, మోత్కుపల్లి బాలకృష్ణ, డికొండ గణేష్, వెంగల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణం నిర్మాణంలో జాప్యం



**చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు, వెలిమినేడు -1 ఎంపిటిసి దేశబోయిన స్వరూపా నర్సింహ డిమాండ్ చేశారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో బీసీ కాలనీలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని, నిరుపయోగంగా పడేసిన పరికరాలను బోర్డును ఆమె శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినా ఒక్క వెలిమినేడు గ్రామంలో మాత్రమే ఎందుకు ఏర్పాటు చేయడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగినా స్పందన లేదన్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని పలుమార్లు సంబంధిత మండల పరిషత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెలిమినేడులో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయకపోవడం పట్ల స్థానిక అధికారులకు గ్రామీణ క్రీడాకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలంలో భూమిని చదును చేసినప్పటికీ ఖోఖో, కబడ్డి, వాలీబాల్ క్రీడలకు సంబంధించిన సామాగ్రిని, బోర్డును ఏర్పాటు చేయకుండా ఖాళీగా పడేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వెలిమినేడులో క్రీడా ప్రాంగణంలో పరికరాలను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు.

# గొల్ల కురుమల అభ్యున్నతి కోసమే గొర్రెల పంపిణీ

**- ఎంపిపి కర్నాటి స్వామియాదవ్**

**మునుగోడు జూలై 28 ప్రభాతవార్త :** గొల్ల కురుమల అభ్యున్నతి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అనా న్నరు. శుక్రవారం మండలపరిధిలోని కోతులారం గ్రామానికి చెందిన 18మంది గొల్ల కురుమల లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం గొల్ల కురుమలే ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. రా ష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడవసారి కూడా అధి కారం చేపడుతుందన్నారు. తదనంతరం గొల్ల కురుమలు గొర్రెల పంపిణీకి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని నిరసన



మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త

మిర్యాలగూడ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని శుక్రవారం తహాశీల్థార్ కార్యాలయంలోని తహాశీల్థార్ పోడియం ఎదుట నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో పలు ఇబ్బందులు వస్తున్నాయని, సమస్యను పరిష్కరించి పట్టాలు ఇవ్వాలని పలుమార్లు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ భూమిని క్లిన్ చేసుకున్నామని, దానిపై కొందరు కబ్జాదారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వపరంగా వరికి ఎలాంటి అధారాలు లేనప్పటికీ కబ్జా నుండి తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని జర్నలిస్టులు అరోపించారు. పట్టాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన జర్నలిస్టులకు పట్టాలిచ్చి అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజాహమీదొద్దీన్, అస్లాం, అయూబ్, జి.వెంకన్న, మహేష్, నరేందర్‌రెడ్డి, నజీమోద్దీన్, మంద సైదులు, వంశీ, పగిడి రామకృష్ణ, నాగాచారి, వేణు, భాస్కర్, ఉమమహేశ్వర్, ప్రసాద్, వీరబాబు, నగేష్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టి రిజర్వేషన్ జాబితా నుండి లంబాడిలను తొలగించాలన్నడం హేయమైన చర్య



మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త

పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్‌టి రిజర్వేషన్ల పెంపుకు బిజెపి ఎంపి సోయం బాబురావు పార్లమెంట్‌లో పోరాడాలని అఖిలభారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లాత్ రామచందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఓ ఎంపిస్థాయిలో ఉన్న బాబురావు ఎస్‌టి రిజర్వేషన్ జాబితా నుండి లంబాడిలను తొలగించాలనడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో కూడా బాబురావు ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, ఇవి అయన సొంతమా లేక బిజెపి విధానమా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణాలో అదివాసి గిరిజనులు కలిసి మెలిసి జీవనం సాగిస్తుంటే బిజెపి ఎంపి విద్వేశం పెంచుతూ మణిపూర్ తరహా కల్లోలం సృష్టించాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ సిఎం కెసిఆర్ 6శాతం ఉన్న రిజర్వేషన్స్ 10శాతం పెంచాడని, రిజర్వేషన్ తొంలగించన్న బాబూరావు వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. అవసరం అయితే అఖిలభారత గిరిజన సంఘం అధ్వర్యంలో దేశ వ్యాప్త అందోళన చేస్తామని, మణిపూర్ తరహా అందోళనలు తెలంగాణలో పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, బిక్షానాయక్, బాషా, శ్రీహరి, తిరుపతి, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో స్వవ్యా సర్వేక్షణ గ్రామెన్ సర్వే



త్రిపురారం,28జులై,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం,మంచినీటి సరఫరాపై నెలకొన్న పరిస్థితులపై కేంద్ర పారిశుధ్య,త్రాగునీటి సరఫరా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అంజనపల్లి ,కంపసాగర్ గ్రామాలలో శుక్రవారం స్వవ్యా సర్వేక్షణ గ్రామెన్ బృందం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్వఛ్ఛ సర్వేక్షణ్ జిల్లా సమన్వయకర్త శంకర్‌బాబు ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో సామూహిక,వ్యక్తిగత,ఇంకుడు గుంతల నిర్మాణం,వ్యక్తి గత మరుగుదొడ్లు,తదితర అంశాలను బృందం సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ సంస్థలైన పాఠశాలలు అంగన్వాడీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యం ,మంచినీటి వినియోగంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణలో తడిపొడి చెత్త సేకరణ వినియోగం తదితర అంశాలపై సమాచారాన్ని ఎంపిక చేసినట్లు ఇండ్లనుండి సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షంరాజు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,ఉపాధిహామి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ మౌలిక సదుపాయాలకు మై హోం రూ.10లక్షల ఆర్థిక సహాయం



మఠంపల్లి జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని చౌటపల్లి గ్రామ పంచాయితీకి మై హోం సిమెంట్ పరిశ్రమ వారు శుక్రవారం గ్రామ సర్పంచ్‌కురూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు చెక్కును మై హోం సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు సర ్పంచ్ కృష్ణవేణి నరేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరి శ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కార్ ్పరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. పరిశ్రమ, పరిసర గ్రామాల పరస్పర సహకారంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో గ్రామంలో పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి పరిశ్రమ సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ జిఎం నాగేశ్వరరావు, పరిశ్రమ అడ్వయిజర్ జగన్నాథరావు, మైన్స్ జిఎం శ్రీనివాసరావు, రత్నం, ఏజిఎం శ్రీనివాస్, శ్రీహరి, కార్యదర్శి కవిత గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ఎంపిపి



మఠంపల్లి జూలై 28 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను శుక్రవారం ఎంపిపి ముడావత్ పార్వతి ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్‌లో రోగులకు అందజేస్తున్న వైద్యసేవలు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని హాస్పటల్‌పరిసరాలను ఆమె పరిశీలించారు. అనంతరం దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్యసేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త ంగా ఉండాలని, రోగులకు మెరుగైన వైద్యం అందజేసి రోగులకు తగు సూచనలు అందజేయాలన్నారు. డాక్టర్లు క్షేత్రస్థాయిలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఆమె వెంట ఎంపిడివో జా నకిరాములు, ఏపివో ఆంజనేయులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ



# జిఓ 46ను వెంటనే రద్దు చేయాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త



టిఎస్ఎల్పీఆర్బీ నియామకాల కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 46ను తక్షణమే రద్దు చేయాలని పోలీసు ఉద్యోగ అశవహులు అన్నారు. జిఓ రద్దు కోరుతూ శుక్రవారం అమరవీరుల స్థూపం వద్ద ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. పాత పద్దతిలోనే పోలీస్ నియామకాలు చేపట్టి గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, వినయ్‌బాబు, అజయ్, నాగరాజు, హరి, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

# 15 తులాల బంగారం, వెండి చోరీ..

మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ముత్తిరెడ్డికుంటలో గురువారం రాత్రి దొంగతనం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ రబీయాబి తన కుటుంబ సభ్యులతో వరుసగా రెండు బెడ్రూములలో నిద్రిస్తుండగా మెయిన్‌డోర్ పక్కన కిటికి గుండా మెయిన్‌డోర్ తెరిచి ఇంట్లోకి ప్రవేశించి మరో బెడ్రూమ్‌లో ఉన్న సూట్‌కేసును తెరిచి చోరికి పాల్పడ్డారు. ఇంటి యాజమాని శుక్రవారం ఉదయం లేచి చూడగా ఇంటి ముందు డోర్ తెరిచి ఉండంతో అందోళనకు గురై ఇంట్లో పరిశీలించగా అందులో భద్రపరిచిన 15 తులాల బంగారం, 16 తులాల వెండి చోరికి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ తెలిపారు.

# మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త



ఆగష్ట్ రెండవ వారంలో హైద్రాబాద్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ సూర ్యపేట జిల్లా ఇంఛార్జ్ తూర్పుగంటి అంజన్న మాదిగ పిలుపునిచా ్చరు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల నియోజకవర్గ కన్వీనర్ కొండపల్లి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించబడిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ ఎ.బి.సి.డి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్దత సాధనకై జరిగే పోరాటంలో నూతన నాయకత్వం నిర్మించాలన్నారు. ఆగష్ట్ 2వ వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంగ్రామంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన గ్రామకమిటీలు నిర్మించి ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బృందాల కమిటి సభ్యులు, అన్ని మండలాల కన్వీనర్లు నందిగామ వినోద్, మాదాసు గోపి, బండారు వీరబాబు, రుద్రపంగు రమేష్, అరిగెల సైదులు, నియోజకవర్గ ఎంఎస్పీ పార్టీ ఇంఛార్జ బచ్చులకూరి ప్రసాద్, పలు గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళ

**ఆలేరు, జూలై 28, ప్రభాతవార్త:**

ఆలేరు నియోజకవర్గం కేంద్రంలోని మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా శుక్రవారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మెగా ఉచిత లైసెన్స్ మేలకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతి యువకులకు చెడ్డదారులు పట్టకుండా ఉండేందుకు సొంత ఖర్చులతో పెద్ద ఎత్తున డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తున్నామని అన్నారు. యువకులు లైసెన్స్ లేనిచో ఇన్సూరెన్స్ లేక సరైన సౌకర్యాలు కోల్పోతున్నారని లైసెన్స్ లేనిచో ప్రమాదాలు జరిపినప్పుడు కుటుంబం రోడ్డుపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లైసెన్స్‌తో అందరికి మంచి జరుగుతుందని అన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా ప్రజలతో మమేకమై ముందుకెళుతున్నామని, నియోజకవర్గంలో 70 లక్షల రూపాయలతో ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహించామని చెప్పారు. సొంత నిధులతో 30 లక్షల రూపాయలతో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, సొంత నిదులతో పునాది కాల్వకు 70 లక్షల రూపాయల, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మోడకొండూరు మండలంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేసిన ఘటన గొంగిడి దంపతులకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మహేందర్ అన్న యువసేన



అధ్యక్షులు పూల శ్రవణ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేస్, పాషికంటి శ్రీనివాస్, గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ సర్పంచ్ దాసి సంతోస్, ఎస్‌కే మహమూద్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, దొంతుల ఎల్లేష్, మూర్చల రమణారెడ్డి, వస్పరి శివ, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, ఎండి ఫయాజ్, టింకు, జింకల భరత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులపై కక్ష సాధింపు చర్యను ప్రభుత్వం మానుకోవాలి.

**చివ్వెంల జనవరి 28,ప్రభాతవార్త: :**

గ్రామపంచాయతీ కార్మికుల అన్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు అన్నారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గత 23 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 23 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మనికడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు



ఈ ఎఫ్,పి ఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతుఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాగర్ ,కృష్ణ నాయక్ , రాంబాబు, శంకర్, రవి ,రాణి,రాంబాబు ,శ్రీను, గోపాల్, బిక్షం, వెంకన్న, తిరుపతమ్మ,వీరమ్మ, ఐలయ్య, మంగ, పూలమ్మ, లాలి, భద్రు , రాములు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం తరలింపు మానుకోవాలి ,విద్యార్థులందరికీ న్యాయం చేయాలి

**సూర్యాపేట, జనవరి 28,ప్రభాతవార్త:**

సూర్యాపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో ఉన్న బీసీ బాలికల వసతిగృహం వేరే చోటకు తరలింపు అధికారుల వెనక్కు తీసుకోవాలని డీఎస్ఓ జిల్లా కార్యదర్శి భాష పంగు సునీల్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం అధికారులు గెంటివేసిన సూర్యాపేటలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గల బిసి బాలికల వసతి గృహం విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యనుఅభ్యసించిన, ప్రైవేటు పాఠశాలలో విద్యానభ్యసించిన విద్యార్థులు అందరూ ఒకటేనని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకొరకు మాత్రమే వసతి గృహాన్ని నిర్వహించడం ప్రవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఇండ్లలోకి తరలించడం సబబు కాదని పేర్కొన్నారు.అదే వసతి గృహం లో విద్యనభ్యసిస్తున్న సుమారు 40 మంది విద్యార్థులు వర్షాభవ నేపథ్యంలో ఇళ్లల్లోకి వెళ్లారని వారు రాకుండానే అక్రమంగా వసతి గృహాన్ని తరలించడం అధికారులకు పద్ధతి కాదని పేర్కొన్నారు. వసతి గృహం అనేది విద్యార్థులకు




ఉపయోగకరంగా ఉండాలి కానీ అధికారులకు కాదని సూచించారు. సంబందిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఇండ్లలోకి వెళ్లిన విద్యార్థులు వచ్చేంతవరకు పదవ తరగతి విద్యార్థులకు ఇదే వసతి గృహంలో ఒకటి కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా శ్రీరామ్నగర్ లోనే బీసీ బాలికల బాలికల వసతి గృహాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనియెడల డిఎస్ఓ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళన నిర్వహిస్తామని బిసి సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు..

## పంచాయితీ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**పెన్‌పహాడ్, జూలై 28 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదె నరసయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద 23వ రోజు నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆటపాటలతో గ్రామపంచాయితీ కార్మికుల్లో ధైర్యసాహసాలు నింపి వినూత్నంగా పాటలు పాడి కార్మికులందరికీ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్నలు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల డిమాండ్లను



ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రవ ంలో మండల ప్రధాన కార్యదర్శి నకిరేక ంటి నరసయ్య, కోశాధికారి దోసపాటి విజయ్‌కుమార్, జిపి కార్మికులు వగ్గు ఉపేందర్, సిలివేరు సైదులు, బొలికొండ లక్ష్మయ్య, గుగ్గిళ్ల ఏడుకొ ండలు, రమణ, నీరజ, మామిడి రజిత, వెంకటమ్మ, ఒగ్గు సత్తమ్మ, ఎల్లమ్మ, సోమయ్య, నరేష్, నాగయ్య, రమణ, సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు స్తంభించిపోతున్న రాకపోకలు

**మోతె, జూలై 28, ప్రభాతవార్త:**



భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని రావిపహాడ్, బురకచర్ల తదితర గ్రామాల్లో చెరువులు నిండి మత్తడి దుంకుతున్నాయి. మరికొన్ని చోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో మండలంలోని విభలాపురం వాగు దాటలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పలు గ్రామాలకు సైతం రాకపోకలు స్తంభించాయి. వంతెన తక్కువ ఎత్తులో ఉండడం, దానిపై నుంచి నీరు ప్రవహిస్తుంది. వర్షాలు, వరదలు వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య తలేత్తితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్నిచోట్ల రోడ్డు కోతకు గురై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## భీమారం బ్రిడ్జిపై నుండి రాకపోకలు నిలుపుదల

**సూర్యాపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త**



మూసీ నుండి భారీగా వరద నీరు దిగువకు వదలడంతో భీమారం బ్రిడ్జి పైనుండి నీరు ప్రమాదస్థాయిలో ప్రవహిస్తుందని తహసీల్దార్ వెంకన్న, రూరల్ ఎస్ఐ సాయిరాంలు అన్నారు. గురువారం రాత్రి భీమారం బ్రిడ్జిని సందర్శించి వారు మాట్లాడుతూ వాహనదారులు బ్రిడ్జిపై నుండి ప్రయాణాలు మానుకోవాలన్నారు. సమీప గ్రామాల్లో ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కార్యాలయంలోని టోల్‌ఫ్రీ నెంబర్ 6281492368 నెంబర్‌తో పాటు డయల్ 100ను సంప్రదించాలన్నారు.

## దూపహాడ్ గ్రామంలో టిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

**పెన్‌పహాడ్, జూలై 28 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జడ వీరయ్య అధ్యక్ష తన పార్టీ బూత్ కమిటీల ఎన్నికను అబ్జర్వర్ బత్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, అబ్జర్వర్ బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయిలో బేత్ కమిటీలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎన్నికైన ప్రతి సభ్యుడు టిఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని కోరారు. గ్రామంలో 30 మందిని బూత్ కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గుగ్గిళ్ల సోమయ్య, తురక భద్రయ్య, నాయకులు మల్లేపల్లి రామయ్య, మల్లేపల్లి వీరభద్రయ్య, చిత్రం అశోక్, కత్తి ఉపేందర్, మాతంగి అరవింద్, సైదులు, ఆర్తి శ్రీనివాస్, ఏరకాల సైదయ్య, కార్యకర్తలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

గత కొద్ది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుర్కపల్లి ఎస్సై రాఘవేందర్‌గౌడ్ కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు వద్ద పోలీసు కాపలాను ఏర్పాటు చేసి చెరువు పక్కనే వెళ్ళే ప్రయాణికులను దాటవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వాగులు, కాలువలు, ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, అలాంటి సమయంలో ఎవ్వరూ కూడా దాటే ప్రయత్నం చేయరాదని ఎస్సై ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్ళల్లో, చెట్ల కింద, వాగుల కింద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వాగులల్లో చేపల వేటకు వెళ్లకూడదని, వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు



పొలాల్లోకి వెళ్ళి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్ళి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్థంబాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## పడమటిగుంటి యూత్ ఔదార్యం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని సంఘ నాయకులు ఆలేటి నర్సింహాగౌడ్ తండ్రి యాదయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా శుక్రవారం పడమటి గుంటి యూత్ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజల నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్నగౌడ్, డైరెక్టర్ బూడిద శేఖర్‌గౌడ్, గుండెగాని సత్తయ్యగౌడ్, పడమటి గుంటి యూత్ అధ్యక్షులు బూడిద శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లం నవీన్‌గౌడ్, ఉపాధ్యక్షులు లోడి నాగరాజుగౌడ్,



మల్లం వెంకటేశంగౌడ్, గుండెగాని కిరణ్‌గౌడ్, లోడి రాజుగౌడ్, కార్యదర్శులు గడ్డం హరీష్‌గౌడ్, లోడి మధు, గుండెగాని వినయ్‌గౌడ్, కోశాధికారులు మల్లం సత్యనారాయణగౌడ్, బొడిగే హరకృష్ణగౌడ్, బూడిద మహేష్‌గౌడ్, కమ్మగాని మహేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారంరోజుల దీక్ష కొనసాగింపు

**రాజాపేట, ప్రభాతవార్త :**

మండలం కోసం 12 గ్రామాల జేఏసీ సభ్యులు కొనసాగిస్తున్నప్పటికి కష్టమైనప్పటికి దీక్షను కొనసాగించారు. రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలిన కోరుతూ శుక్రవారం 353వ రోజు చుట్ట ఉన్న గ్రామ ప్రజల సమక్షంలో మహిళలు యువకులు, పెద్దలు చల్లూరి శివ, శ్యామలభాస్కర్, నెరల్ల భద్రయ్య, మంగలిపల్లిరములు, కొమ్మగాని శాంతయ్య, మిసైలెమ్మ, కంటకం ప్రశాంత్, గోళికిరణ్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, బల్లబాలరాజు,



యం.డీ.హుస్సేన్, ల్లెపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఉదారత

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఇండ్ల కొరకు ఉపయోగించే టార్పాలిన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన జల్ది వెంకటమ్మ, పెండ్యాల కనకమ్మ, నిమ్మల భిక్షం, బుర్ర శోభన్‌భాబు, మరాటి స్వామి, పోచం లింగయ్య, ఫాతిమా, అండాలు, పొడిచేడుకు చెందిన గోగుల శివయ్య, గుండెపురం నరసయ్య, జాలబోయిన శంకర్‌లకు టార్పాలిన్‌లను అందజేశారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఫాతిమాకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డా.గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి ప్రజలు ఈ టార్పాలిన్‌లను సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా డైరెక్టర్‌లు ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాసరెడ్డి, కాగితాల నర్సిరెడ్డి, కార్యదిర్శ మెట్టు మంగేష్, ముప్ప వెంకట్‌రెడ్డి, బుస్స రవి, బద్ధం నాగార్జునరెడ్డి, యూత్ విభాగం జిల్లా అధ్యక్షులు బీసు మచ్చగిరి, ఎం.డీ.రఫీ, బుర్ర రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎర్ర మానసకు రూ. 60వేలు, గుల్లేని మౌనిక రూ.27వేలు మంజూరు కాగా వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, వార్డు సభ్యులు జిన్నా బాలరాజు, గుల్లేని భాస్కర్, కృష్ణస్వామి, కర్రె మల్లేష్, కర్రె బీర మల్లయ్య, పల్లెపాటి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు పుచ్చుల జహంగీర్, దుద్దుల రాజు, ఒగ్గు భిక్షపతి, కారింగుల కిష్టయ్య, ఇండ్ల వెంకటేష్, పూర్మా బాలయ్య, శిఖ శ్రీను నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పందులు రోడ్లపై తిరగకుండా యజమానులు చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున పందుల ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పందుల యజమానులతో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ .. పందుల రోడ్లుపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనియెడల మున్సిపల్ ఆధ్వర్యంలో పందులు పట్టించి జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.




## దుర్గమ్మ పండుగకు ఆహ్వానించిన ములకలపల్లి గ్రామస్తులు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం మల్కలపల్లి గ్రామంలో జరిగే దుర్గమ్మ తల్లి పండుగకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని టీఆర్ఎస్ జిల్లా నాయకులు గట్టు తేజస్వి నిఖిల్‌ను ములకలపల్లి గ్రామస్తులు వచ్చే నెల 1వ తేదీన దుర్గమ్మకు పండుగకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మడి మల్లప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్‌యాదవ్, మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రాసాల ఐలేష్‌యాదవ్, చంద్రయ్య, నర్సిరెడ్డి, మల్లేష్, శివ, బాలుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



అకాల వర్షం వలన ఇండ్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో బొంత కృష్ణవేణి, జనగామ మంగమ్మ రెండు కుటుంబాలకు చెందిన ఇండ్లు వర్షానికి కూలిపోవడం జరిగిందని, వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో ఇండ్లు కూలిపోయిన బాధితులను అదికారులు, ప్రజాప్రతినిధులు ఎవ్వరూ పరామర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజలు శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండవద్దు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో వర్షాఆలకు కూలిపోయిన ఇళ్ళను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ .. ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, మోహన్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శిక అరవింద్‌గౌడ్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :**

హైద్రాబాద్ నాగోల్‌లోని జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జాతీయ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన సిక అరవింద్‌గౌడ్‌ని గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు అమరవేణి నరసగౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల్లో చదివే వారికి పూర్తిస్థాయిలో ఫీజు చెల్లించడం పట్ల హర్షం



తుంగతుర్తి 28 ప్రభాతవార్త

ఇతర రాష్ట్రాల్లోని విద్యా సంస్థల్లో చదివే బిసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఫీజు చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించడం పట్ల ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రకటన పట్ల రాష్ట్రంలోని వెనకబడిన తరగతిలకు చెందిన విద్యార్థులకు మేలు జరగుతుందని అన్నారు. దేశంలోని ఐఐటిలు, సెంట్రల్ వర్సిటీలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతిభావంతులైన బిసి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజులు ప్రభుత్వమే భరాయిస్తుందని అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే ఈ అవకాశాన్ని బిసి విద్యార్థులకు కూడా కల్పించడం బిసి విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విదేశాల్లో చదివే బిసి విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌తో పాటు రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ పూర్తిస్థాయిలో చెల్లించడం జరుగుతుందన్నారు.

# గుండ్ల సింగారం బ్రిడ్జిని పునర్ నిర్మించాలి

నూతనకల్ 28 ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లను, బ్రిడ్జిలను వెంటనే ప్రభుత్వం పునర్నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎడవల్లి, గుండ్ల సింగారం బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఆదేశానుసారం, పిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూచనల మేరకు పరిశీలించి మాట్లాడుతూ 60 ఏళ్ల క్రితం కట్టిన గుండ్ల సింగారం బ్రిడ్జిని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాలకే దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, పిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, సూర్యాపేట జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు,



నూతనకల్ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, మద్దిరాల, నూతనకల్ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, అవిలమల్లు, చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అంజయ్య, గణేష్ యాదవ్, సాగర్, అశోక్ యాదవ్, వెంకన్న, ప్రసాదరావు, ప్రసాద్, బద్రి, హేమ, అజయ్, భాను, యువజన నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల చెరువును పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు

నాగారం 28 ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాగారం మండలం వర్ధమానుకోట మంచాల కుంట (మంచినీళ్ల చెరువు) అలుగు తెగిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ ప్రవాహంతో చెరువు మత్తడికి ఉన్న గోడ కూలిపోయింది. దీంతో చెరువులోని నీరు వృధాగా బయటకు వెళ్తుంది. విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. తాత్కాలికంగా కొంత నీటిని బయటకు పంపిన తర్వాత ఇసుక బస్తాలతో కట్ట వేస్తామని నీటి పారుదల శాఖ డిఈ పిచ్చయ్య తెలిపారు. మత్తడి గోడ నిర్మాణంకు కలెక్టర్ మరియు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు నివేదికను పంపనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి



నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభరాణి, ఎంపిఓ శ్రీనివాస్, లింగమల్లు, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, బిక్షం, సైదులు, సోమయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన ఏఓ

తిరుమలగిరి 28 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో పత్తి, వరి పంటలను మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. పత్తి మొక్కల సాళ్ల మధ్య నీరు నిల్వకుండా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలి. అధిక వర్షాల వల్ల పత్తి మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉంది. దీనిని అధిగమించడానికి మొక్క వయసు బట్టి 10 గ్రాముల పోటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు 5 సెం.మీ దూరంలో పోసుకోవాలని సూచించారు. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేర్లకు తెగులు సోకడానికి అవకాశం ఉంటుంది. దీని నివారణకు 3 గ్రా. కాఫర్ యాక్సి ఫ్లోరైడ్ లేదా ఒక గ్రా. కార్బన్ జిమ్ లీటరు నీటికి కలిపి ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పొదల చుట్టూ నేలపై వారం




వ్యవధిలో రెండుసార్లు పోయాలని చెప్పారు. వరినాట్లు వేసిన పొలాలు, పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆ పొలాలను దుమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకోని నేరుగా విత్తుకోవాలని చల్లటి వాతావరణంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉంటుందని దీని నివారణకు ట్రై సైక్లో జోన్ మాన్‌కో జెబ్ 2.5 గ్రా. లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మండలంలో పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చి రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతులు ఆగస్టు 3వ తేది లోపు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరెడ్డి, రైతు బంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, రైతులు మల్లయ్య, సోమనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు, పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

తిరుమలగిరి 28 ప్రభాతవార్త

భారీ వర్షాలకు రైతుల పంటలు దెబ్బతిన్నాయని ఇండ్లు కూలిపోయాయని బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్ నాగరి గారి ప్రీతం, టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మామిడాల గ్రామంలో భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు, ధ్వంసమైన ఇండ్లను పరిశీలించారు. భారీ వర్షాలకు రైతుల పంట నీట మునిగాయని పేదల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులయ్యారని వారు చెప్పారు. వీరందరికి ప్రభుత్వమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు అమరేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, ఎంపిటిసి జమ్మిలాల్, ప్రేమ్‌ప్రసాద్, లింగన్న, అబ్బాస్, శేఖర్‌రెడ్డి, సుధాకర్, రాజు, సురేష్, రాజేష్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.






# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

అడ్డగూడూరు 28 ప్రభాతవార్త



మోత్కూరు తిరుమలగిరి మెయిన్ రోడ్డు పాటిమట్ల చౌరస్తా నందు శుక్రవారం అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ వాహనం యొక్క సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

తుంగతుర్తి 28 ప్రభాతవార్త



మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీర్ల పండుగ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు అతీతంగా హిందు ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని అనాదిగా వస్తున్న తెలంగాణ సంస్కృతిలో భాగంగా తెలంగాణ పల్లెల్లో జరుపుకునే పండుగ మొహరం అన్నారు. ఈ మేరకు పీర్లను ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో దులావ్ ఆడుతూ ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వెలుగుపల్లి గ్రామానికి చెందిన పీర్ల నిర్వాహకులకు రూ.5 వేలు విరాళంగా ఇచ్చారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నూతనకల్ 28 ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామ ఆవాస ప్రాంతమైన గుండ్ల సింగారం గ్రామానికి చెందిన సామ లింగారెడ్డికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం శుక్రవారం ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సర్పంచ్ కొచ్చర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

శాలిగౌరారం 28 ప్రభాతవార్త




శాలిగౌరారం తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నాడు. 2015 నుంచి ఇప్పటి వరకు తహసీల్దార్‌గా పనిచేస్తూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం మొట్టమొదటి సారిగా చేపట్టిన సాదా బైనామా దగ్గర నుంచి ధరణి పోర్టల్ వరకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం పనిచేస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేసి నేడు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందడంతో మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమాజ సేవతోపాటు ప్రకృతిసేవలో వాసవి క్లబ్

*నేరేడుచర్లటౌన్ జూలై 28 ప్రభాతవార్త*

సమాజ సేవతోపాటు ప్రకృతిసేవలో కూడా వాసవి క్లబ్ భాగస్వాములు అవుతుందని వాసవిక్ ్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్వంగవీటి గురుమూర్తి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పిలుపు మేరకు విద్యాసేవ, ప్రకృతి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్చైర్మన్ చందమళ్ల జయబాబుతో కలిసి విద్యార్థులకు నోటు పుసకాలు పంపిణీ చేసి మొక్కలు నాటిన సందర్భంగామాట్లాడుతూ సేవయే వాసవి వనిత క్లబ్ లక్ష్యమన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికోసం సేవలందిస్తూ స్వచ్ఛంద సంస్థలలో వాసవి క్లబ్ అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు సేవలందించడంతోపాటు నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల విదా ్యభ్యాసానికి తోడ్పాటునందిస్తున్నారని కొనియాడారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో మంచినీటి సౌకర్యార్థం500 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు వాటర్ ట్యాంక్లను బహుకరించారు. మొదట స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా శివాజీనగర్లో ఇల్లు కూలిపోయిన బాధితుడు ఇంజమూరి వెంకటయ్య కుటుంబానికి క్లబ్ సభ ్యుల ఆర్థిక సహకారంతో రూ.5 వేలతోపాటు 25 కేజీల బియ్యం, పలు



వురు బాలింతలకు, వృద్ధులకు నెలవారీ పింఛన్ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో పట్టణ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, వాసవి, వనిత క్లబ్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజ్, మురారిశెట్టి రమేష్, సభ్యులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, రాచకొండ రామకోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల పుల్లయ్య, జూలూరు అశోక్, నీలా రామ్మూర్తి, చందా కిషన్, గెల్లి మహాలక్ష్మి, పొలిశెట్టి నిర్మల, రాచకొండ నాగలక్ష్మి, సరస్వతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన కోడిగుడ్లు సరఫరా

*నేరేడుచర్లటౌన్ జూలై 28 ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన కోడిగుడ్లను మాత్రమే గుత్తేదారులు సరఫరా చేస్తున్నారని హుజూర్నగర్ సిడిపిఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలో కుళ్లిపోయిన గుడ్లు పంపిణీపై దినపత్రికలలో వచ్చినవార్తలకు స్పందించి మున్సిపాల్టీ పరిధిలోని 5వ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి మండలాల్లో 277 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు నాణ్యమైన కోడిగుడ్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మొత్తం కేంద్రాలలో 8 నెలల నుండి 6 నెలలలోపు 8వేల మంది చినా ్నరులు, 7 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు 6వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. 6 నెలలలోపు చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలోనే వారికి కోడిగుడ్లు, బాలామృతం ఇస్తామన్నారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు ఇప్పటికే బాలామృతంతోపాటు 16 కోడిగుడ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే ఒక్కొక్క గుడ్డు 45 గ్రాముల నుంచి 52 గ్రాముల వరకు ఉంటుందన్నారు. గతంలో కోడిగుడ్ల సరఫరాలో అవినీతి జరుగుతుందని, ఈసారి కోడిగుడ్లపై ప్రత్యేకంగా బ్లు, రెడ్ గుర్తులతోపాటు



కోడింగ్ ఉంటుందన్నారు. మొదటి బ్యాచ్లో వచ్చే గుడ్ల మీద బ్లూ కలర్, రెండవ బ్యాచ్లో వచ్చే గుడ్ల మీద రెడ్ కలర్ ఉంటుందన్నారు. ఈ గుర్తులు లేనట్లయితే అవి అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసిన గుడ్లు కావన్నారు. కేంద్రాలకు ప్రతి 15 రోజులకు సరిపోయేగుడ్లను ఒక్కసారిగా దిగుమతి చేయనున్నట్లు తెలిపారు. దిగుమతి చేసే సమయంలో గుడ్లను పరిశీలించుకోవలసిన పూర్తి బాధ్యత అంగన్వాడి టీచర్లదే అన్నారు. కొన్ని పత్రికలలో అంగన్వాడికేంద్రంలో కోడిగుడ్లు కుళ్లిపోయినట్లు వార్తలు వచ్చాయని, కానీ ఇక్కడ పరిశీలించగా అలాంటివి ఏవీ లేవన్నారు. అంతేగాకుండా ఇంత వరకు లబ్దిదారులుఎవరు కూడా మాకు ఫిర్యాదు చేయలేదని తెలిపారు. ఆమెవెంట అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, టీచర్ పు ష్ప ఉన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది ఉద్యోగాలను కమబద్దీకరణ చేయాలి

*మేళ్ళచెరువు జూలై 28 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 24వరోజు గ్రామ పంచాయితీ పారిశుధ్ద్య కార్మికుల, ఉద్యోగుల సమ్మె శిబిరంలో సిఐటియు, రైతుసంఘం, సిపిఎం బాధ్యులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి న్యాయం చేసి సమ్మె విరమింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో రా త్రింబవళ్లు పని చేస్తూ వివిధ ప్రభుత్వ పథకాలను, హరితహారం కార్యక్రమాలను స క్రమంగా అమలు చేస్తూ నిరంతరం శ్రమిస్తున్నగ్రామ పంచాయితీ సిబ ్బంది పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి అవలంబించడం మంచి విధానం కాదని, ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ సిబ్బంది నా ్యయమైన కోర్కెలను అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో పాల్గొన్న సిబ్బంది వివిధ రకాల నిరసనల కార ్య క్రమా లు నిర్వహించారు. ఈ సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా బాధ్యులు నాగారపు పాండు, వట్టెపు సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, గ్రామ పంచాయితీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు అన్నె పంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జునరావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చి నపంగు కోటయ్య, సాదా వెంకన్న, కీతవరపు సైదులు, భూక్య సైదా, చలమంచి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, మోషయ ్య, వీరయ ్య, కాశయ్య, సైదాచారి, నవీన్, ఉపేందర్, కిరణ్, నాగరాజు, అప్పమ ్మ, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జో ్యతి, సీతమ్మ, కుమారితోపాటు అన్ని గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కారి ్మకుల సిబ్బంది పాల్గొనా ్నరు.




## నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ను సన్మానించిన పెరిక సంఘం

*నేరేడుచర్లటౌన్ జూలై 28 ప్రభాతవార్త*




నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ను శు క్రవారం మండల పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్ఐ పరమేష్ ఇటీవల నేరేడుచర్ల నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెరిక సంఘం సభ ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం అధ్యక్షులు కీతా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నని జనార్ధన్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కీతా కనకరావు, పిన్నెల్లి మల్లేష్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నిగిడాల సైదులు, గౌరవ సలహాదారులు అందె వెంకయ్య, నట్టె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గర్జన విజయవంతం చేయాలి

### -రాజీం నాయక్చౌహాన్

*రాజాపేట, ప్రభాతవార్త :*

దేశంలో రాష్ట్రంలో గిరిజన ఆదివాసీలపై జరగుతున్న దాడులను నిరసనగా 29వ తేదీన గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జరగబోయే సమావేశానికి విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ చైర్మన్ ముడావత్, రాంజీనాయక్చౌహాన్ పిలుపునిచ్చారు. శుక్రరవారం రాజాపేటలో ఈ సందర్భంగా మాట్లాడారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఉమేష్చారి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్కుమార్ హాజరవుతున్నారని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు సకాలంలో రావాలని తెలిపారు.

# లబ్ధిదారులకు కార్లు ఉన్నాయని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త :*

వంగపల్లి గ్రామంలో డబుల్బెడ్రూం లబ్ధిదారులకు కార్లు ఉన్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజుగౌడ్ చూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రేపాక స్వామి డిమాండ్ చేశారు. వంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్బెడ్రూం ఇండ్లపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వంగపల్లి గ్రామ సర్పంచ్ భర్త కానుగు బలరాజుగౌడ్ చేసిన వ్యాఖ్యలను జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేవంలో మాట్లాడుతూ .. వైపరీత్యంతో నీళ్ళు వస్తే దాన్ని రాజకీయం చేస్తున్నారన్నారు. కేసిఆర్ సహకారంతోనే ఆలేరు ఎమ్మెల్యే వంగపల్లిలో డబుల్బెడ్రూం లబ్ధిదారులకు అందిస్తుంటే బీర్ల ఐలయ్య, కానుగు బాలరాజుకు నిద్ర పట్టడం లేదన్నారు. వంగపల్లి గ్రామంలో డబుల్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన సమయంలో ఎంపీటీసీ భర్తగా సర్పంచ్గా ఉన్న నీవు తహసిల్దార్కు స్థలాన్ని చూపించిందని నీవు కాదా అని ప్రశ్నించారు. శంకుస్థాపన సమయంలో కొబ్బరికాయలు కొట్టింది నిజాం కాదా అని ధ్వజమెత్తారు. డబుల్బెడ్రూం ఇండ్లు పొందిన లబ్ధిదారులకు కార్లు ఉన్నాయని నిరాధారణ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. డబుల్బెడ్రూం ఇండ్లు తీసుకుంటున్న లబ్ధిదారుల్లో ఒక్కరికైనా కారు ఉంది అని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం చేసుకుంటానని, లేదంగా గ్రామ సర్పంచ్గా ఉంటున్న మీ భర్యతో రాజీనామా చేయిస్తావా అని రేపాక స్వామి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్రెడ్డి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీర్ల ఐలయ్య డైరెక్షన్లో కానుక బాలరాజ్ ఎగిరి పడుతున్నాయని అన్నారు. కేసిఆర్ మరోకసారి హ్యాట్రిక్తో పాటు సునీత మరోకసారి గెలిచి మంత్రి అవుతుందన్నారు. ప్రతి దాన్ని రాజకీయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణస్వామి, మండల యూత్ అధ్యక్షులు ఎం.డీ.అజ్జు, లబ్ధిదారులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

## - టిపిసిసి ప్రధాన కార్యదర్శి

## చెల్లమల కృష్ణారెడ్డి సమక్షంలో చేరిక

మునుగోడు జూలై 28 ప్రభాతవార్త

బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నుంచి మండలపరిధిలోని ఊకొండి, సింగారం గ్రామాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కా ం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహగౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెల్లమల కృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద, మద్యతరగతి కుటుంబాల బతుకులు చిన్నాబిన ్నం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యున్నతి కోసమే నిలబడుతుందన్నారు. కాంగ్రెస్



పార్టీలో చేరిన వారిలో మానుపాటి సత్యనారాయణ, వేముల నరసింహగౌడ్, చెదురు వెల్లి నాగరాజు, పాలకూరి మధు, బొడ్డుపల్లి సాయి, బోయపల్లి రజనీకాంత్, జలా హరికృష్ణ, చెదురువెల్లి మహేష్‌లు ఉన్నారు. ఈ కార్య క్రమంలో బొమ్మగాని అనిల్, పగిళ్ల శ్రీనివాస్, కందుల సూర్యప్రకాశ్‌గౌడ్, చాలా చందు, జింకల మారయ్య తదితరులు




## మృతుని కుటుంబానికి జడ్పీటిసి బలరామ్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని ముత్యాలమ్మగూడెంనకు చెందిన మల్లెబోయిన యాదయ్య అకాలమరణం చెందడంతో శుక్రవారం ఆయన మృతదేహానికి జడ్పీటిసి తరాల బలరామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చి రూ. ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జడ్పీటిసి వెంట దుగినవెల్లి ఎంపిటిసి మల్లెబోయిన శ్రీలతకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు కారింగు లింగస్వామి, మాజీ సర్పంచులు యాదయ్య, లింగస్వామి, శ్రీను, వార్డుమెంబర్ మన్నెం సైదమ్మ అంజయ్య ,తరాల యాదయ్య, నిమ్మనగోటి అంజి, వరికుప్పల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ గుడి హుండీ లెక్కింపు

నిడమనూరు, జూలై 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇండ్లకోటయ్యగూడెం గ్రామపంచాయితీలోని ప్రసిద్ధి గాంచిన కోట మైసమ్మ గుడి హుండీని శుక్రవారం ఆలయ అధికారులు లెక్కింపు చేపట్టారు. మూడు నెలల ఇరవై ఎనిమిది రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 9,08,520 వచ్చినట్లు జిల్లా దేవస్థాన సహాయ కమీషనర్ మహేంద్రకుమార్, మిర్యాలగూడ పరిశీలకులు ఈసం రమేష్, చైర్మన్ ఆంజనేయులు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్, రమణ, శ్రీను, పద్మ, యాదయ్య, సాయిభక్త బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త



చిటా ్యల మ ండలం వెలిమినేడు గ్రామంలోని 7వ వార్డుకు చెందిన అంతటి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, కర్నాటి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, గోలి మహేష్, అంశల శ్రవణ్, మాస రమేష్, ఉంగరాల పటేల్, చెరుకు నాగరాజు, గుండెపూరి చంద్రయ్య, చిరగోని శ్రీశైలం, గోలి నరేష్, వీరమళ్ల మల్లేష్, మేడి రాజు, కూరాకుల సుధీర్, బైకాని స్వామి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది

చింతపల్లి,28జులై,ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి ,రాంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని ,ఎవరూకూడా పార్టీ ఫిరాయించలేదని మునుకుంట్ల శేఖర్‌గౌడ్, కొప్పుల జంగయ్యగౌడ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శాసన సభ్యులు రవీంద్రకుమార్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారనటం అసత్య ప్రచారమన్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం బిఆర్ఎస్ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంకు వెళితే వారికే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అని చెప్పటం ఎంత వరకు సమంజసం అని, అది వారి విజ్ఞతకు నిదర్శనమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి శూన్యంఅని గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని , రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ప్రజలు ఇందిరమ్మ పాలనను కోరుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు కొడుదుటి శంకర్,ఎంపిటిసి సునిత వసంత్, ముద్దం మల్లేష్, దశరథ, గోపాల్, మల్లేష్ నక్కమోని, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నిడమనూరు, జూలై 28 ప్రభాతవార్త



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ప్రమీల పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 2023 సాధారణ ఎన్నికలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పలు పార్టీల నాయకులు, ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు విశ్వనాథుల రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంచం సతీష్, తహసీల్దార్ కార్యా లయ సిబ ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

కట్టంగూర్, జూలై 28 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె శు క్రవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు కానుకు వెంకన్నగౌడ్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్య క్షులు కత్తుల రామలింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి, పొన్న అంజయ్య, కాపుగంటి శ్రీనివాస్,తాటి కొండయ్య,బట్టు ముత్తయ్య, పుణ్ణం రాజు వెంకన్న, కాసర్ల స్వప్నారెడ్డి, పాలడుగు బాలకృష్ణ,చిలుముల రవి,పల్లె జానయ్య, రాంబాబు, ఏకుల యాదమ్మ, వినోద్, మేడి లచ్చుమ్మ, జంజిరాల వెంకన్న, రత్నం,మైసయ్య, గునుగుంట్ల వెంకటయ్య, గిరి, మచ్చ ఎల్లమ్మ, కత్తుల శ్రీను, సలోని,వేముల అంజయ్య, రాంబాబు, అన్నెపర్తి గిరి, నర్సింగ్ శ్రీను, మేడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కంకణాల

చింతపల్లి,28జులై,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ ఉప సర్పంచ్ కట్కూరి నారాయణ గౌడ్,రజిత దంపతుల కుమార్తె సహస్ర జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ మల్లోజు జగన్ చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్,బాదేపల్లి నిరంజన ్గౌడ్, ప్రధాన కార్యదర్శి లాలుగౌడ్, ఉపాధ్యక్షుడు వల్ల శ్రవణ్‌గౌడ్, జిట్ట జగన్ ,మల్లోజ్, గోపి, గ్యార యాదయ్య,కొత్త కుమార్‌గౌడ్, మురళి చికెన ్సెంటర్ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుర్రం మైసయ్య, గుర్రం జ్యోతి, మందుగుల రామస్వామిలు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసు కున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత ్‌రెడ్డి ఒక్కో భాదిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన నగదును ట్రస్టు సభ్యులు శుక్రవారం ఆయన భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జనపాల శ్రీను, రూపని భిక్ష మయ్య, ఎల్లయ్య, నడింపల్లి గోపాల్, అనంతుల శంకరయ్య, పాకాల బాల రాజు, వేముల లింగయ్య, మర్రి రమేష్, మర్రి అశోక్ పాల్గొన్నారు.



## ప్రవీణ్‌ను కలిసిన చల్మెడ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌ను కలిశారు. అక్కడి స్థానిక నేతలు కలిసి టీ తాగుతూ కాసేపు ముచ్చటించారు.

# వదలని వరద - తప్పని తిప్పలు



భీమారం బ్రిడ్జిపై పోలీస్ బందోబసు



కోదాడ మీదుగా వెళ్తున్న వాహనాల దృశ్యం

మొదటి పేజీ తరవాయి

వరద ప్రవాహానికి మోతె మండలంలోని రావిపహాడ్ గండ్లచెరువు అలుగు పోస్తుంది. మామిళ్లగూడెం నుండి విభళాపురం వెళ్లే కల్వర్టుపై నీరు ప్రవహిస్తుంది. దీంతో 20 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ఆయా గ్రామాలకే పరిమితమయ్యారు. నీటి ప్రవాహం తగ్గితే పక్క గ్రామాలకు వెళ్లే అవకాశం కలుగుతుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ, నరి స ంహాపురం, మామిళ్లగూడెం, విభళాపురం వరద ప్రాంతాల్లో శుక్రవారం కోదాడ డిఎస్పీ ప్రకాష్‌యాదవ్, మునగాల సిఐ వీరరాఘవులు పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయవాడ వెళ్లేందుకు వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ మీదుగా దారి మళ్లిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఐతవరం వద్ద జాతీయ రహదారిపై కీసర వద్ద వరద రావడంతో మున్నేరు వాగు ప్రవాహం ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్నేరు వాగు ఉదృతికి ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రయాణీకుల సంక్షేమం దృష్ట్యా వాహనాలను అనుమతించడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ మీదుగా మళ్లిస్తున్నారు. అదే విధంగా హైద్రాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లేందుకు వాహనాలను నార్కెట్‌పల్లి, మిర్యాలగూడ, విజయవాడ మీదుగా మళ్లిస్తున్నారు. విశాఖపట్నం నుండి కూడా అదే రహదారి గుండా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వాహనాల రద్దీ పెరిగింది. ఎప్పటికప్పుడు పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. మున్నేరు వాగు ఉదృతి తగ్గగానే తిరిగి వాహనాలను అనుమతించనున్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం కస్తాల గ్రామ వాగు ఉదృతి తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో గ్రామంలోకి రాకపోకలు నిలిచిపోయాయి. వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే తప్ప ప్రజల ఇబ్బందులు తొలగవు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చినప్పుడల్లా ఇదే సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గతంలో ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగలేదు. హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ చెరువు కూడా అలుగు పోస్తుంది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. మూసీ ప్రాజెక్టులో వరద ప్రవాహం అధికమైంది. ఎనిమిది క్రస్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో వరద ప్రవాహం అధికమైంది. ఈ నేపధ్యంలో ముందు జాగ్రత్తగా సూర్యాపేట మండలం భీమారం బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేశారు. డిఎస్పీ నాగభూషణం, సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ సాయిరాంలు బ్రిడ్జి వద్ద పరిస్థితిని సమీక్షిస్తూ జాగ్రత్తలు చేపట్టారు. చేపలు పట్టేందుకు కూడా ఎవరూ వెళ్లకూడదని సూచించారు. బ్రిడ్జిపై కూడా నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతనకల్ మండలం గుండ్లసింగారం సమీపంలో సూర్యాపేట - దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న వంతెన చివరలు కోతకు గురయ్యాయి. వరద తాకిడికి రోడ్డు కోతకు గురవడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మరమ్మత్తులు జరపాలంటే నీటి ఉదృతి తగ్గాలి. నూతనకల్ నుండి ఎడవెల్లికి వెళ్లే రహదారి కూడా కోతకు గురైంది. రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. శాశ్వత మరమ్మత్తులు చేపడితే తప్ప భవిష్యత్‌లో సమస్య ఉత్పన్నం కాదు. జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో ఈ నెల 27 ఉదయం 8:30 గంటల నుండి 28 ఉదయం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 7.9 మి.మీ వర్షపాతం నమోదైంది. తిరుమలగిరిలో 2.8 మి.మీ, కోదాడలో 1.5 మి.మీ వర్షపాతం నమోదైంది. అతి తక్కువగా మోతె మండలంలో 0.3 మి.మీ వర్షపాతం నమోదైంది. చెరువులు, ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడం, భూగర్భ నీటి మట్టం పెరగడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించారు. రెండు, మూడు రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏది ఏమైనప్పటికీ వానాకాలం నాట్లు ఆగస్టు 10 వరకు పూర్తిగావించే విధంగా రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.



కస్తాల గ్రామ వాగు దృశ్యం



కోతకు గురైన వంతెన దృశ్యం



పరిశీలిస్తున్న డిఎస్పీ ప్రకాష్ యాదవ్

## మూసీ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**కేతేపల్లి, జులై 28, ప్రభాతవార్త :** మూసీ ప్రాజెక్టుకు భారీగా నీటి వరద వస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. శుక్రవారం నాడు ఆయన మూసీ ప్రాజెక్టు సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం వద్ద మూసీ ప్రాజెక్టు భారీ వదర ప్రవాహం కొనసాగుతుంది. 8గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఇన్‌ఫ్లో 25,365 క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 38,595 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి సామర్థ్యం 645 అడుగులు ఉండగా ప్రస్తుత సామర్థ్యం 641 అడుగుల వరకు ఉంది పూర్తిస్థాయి నీటి నిల్వ 4.46 టిఎంసీలు కాగా, ప్రస్తుత నీతి నిల్వ 3.42 టిఎంసీలుగా ఉన్నట్లు ఇరిగేషన్ ఇంజనీర్లు, అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా సహాయంగా ఉండేందుకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సిద్దంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతి పెరుగుతున్న మూసీ తీర ప్రాంత ప్రజలను అప్రమత్తంగా చేస్తూ, జంతువులను కూడా ఆయా ప్రాంతాలలో సంచరించకుండా చూడాలన్నారు. ముంపుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల అధికారులు, పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కేతేపల్లి మండలం ముంపు గ్రామాల ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. సూర్యాపేట నుండి మిర్యాలగూడకు వెళ్ళే రహదారిలో బొప్పారం గ్రామం వద్ద రోడ్డు నీటిలో మునిగిపోయినందున రాకపోకలను పూర్తిగా బంద్ చేయడం జరిగిందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో నకిరేకల్ తహాశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. నియోజకవర్గానికి సంబంధించిన ఆర్‌ఓ ఆఫీస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద రద్దీ ఎక్కువగా ఉన్నందున ఖాతాదారులను క్యూలో ఉంచకుండా ఏటిఎం కార్డులను జారీ చేసి సులభతరం చేయాలని పోస్టల్ అధికారులను కోరారు. అనంతరరము జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఐటి టవర్‌ను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్భూగుప్తా, నల్లగొండ రెవిన్యూ డివిజన్ అధికారి రవి, తహాశీల్దార్‌లు ప్రసాద్, మధుసూధన్‌రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

**మూసీ ప్రాజెక్టు తక్షణ నీటి మట్టం, ఇన్‌ఫ్లోలు మరియు అవుట్ ఫ్లోలు**

నీటి మట్టం ప్రస్తుతం / ఎఫ్‌టిఎల్): **641.04 అడుగులు / 645.00 అడుగులు**

సామర్థ్యం ప్రస్తుతం / స్థూల) **3.46/4.46 టిఎంసి,**

మొత్తం ఔట్ ఫ్లో : **19,431 క్యూసెక్కులు ద్వారా**

గేట్లు : **19,235 క్యూసెక్కులు**

(క్రస్ట్ గేట్లు **8** సంఖ్యలు ( సి**2**,సి**3**,సి**4**, సి**5**,సి**6**,సి**7**,సి**8**,సి**10**) **7** ఒక్కొక్కటి)

కాలువలు: **140 క్యూసెక్కులు**

ఎడమకాలువ : **46 సి/ఎస్ (6)**

కుడికాలువ : **98 సి/ఎస్ (12)**

ఇన్‌ఫ్లో : **20,092 క్యూసెక్కులు**





## కనువిందు చేసిన మయూరాలు

కట్టంగూర్, జూలై 28, ప్రభాతవార్త



జాతీయ పక్షి మయూరాలు మండలపరిధిలోని పరడ గ్రామ శివారలో రహదారి వెంట శుక్రవారం కనువిందు చేశాయి. గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూ వాతావరణం చల్లగా మారడంతో కట్టంగూర్ నుండి పరడ వెళ్లే దారిలో జామ తోట సమీపంలోని గుట్టల వద్ద మధ్యాహ్నాం 12 గంటల సమయంలో రెండు నెమళ్లు రోడ్డు పక్కన కనువిందు చేశాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒక మయూరం పురి విప్పి నాట్యం చేసింది. విధి నిర్వహణలో భాగంగా పరడ గ్రామానికి వెళ్తున్న మండల అభివృద్ధి అధికారి పొరెల్ల సునీత ఆ చిత్రాలను తన సెల్ ఫోన్లో బంధించారు. ఇంతలో ద్విచక్ర వాహనదారుడు అటుగా రావడంతో ఆ అలికిడికి మయూరాలు పొదల్లోకి పరిగెత్తాయి. గత కొనేళ్లు గా పరడ గుట్టల్లో నెమళ్లు సంచరిస్తున్నట్లు ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ నెమళ్లు సంచరిస్తున్న విషయాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించనున్నట్లు తెలిపారు. జాతీయ పక్షి నెమళ్లను పరిరక్షించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీటిని వేటాడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.